

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 286 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, జనవరి, 20 , 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## గద్దర్ అవార్డులకు ముహూర్తం ఫిక్స్

**ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ చలనచిత్ర అవార్డులను ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**

**ఈ మేరకు కమిటీ సభ్యులు, అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచన**

**శనివారం నాడు సచివాలయంలో సమావేశమైన గద్దర్ అవార్డుల కమిటీ**



హైదరాబాద్,జనవరి,18,తెలంగాణ పత్రిక: గద్దర్ అవార్డులకు తెలంగాణ ప్రభుత్వం ముహూర్తంఫిక్స్ చేసింది. ఈ ఏడాది ఉగాది పండుగ నుంచి గద్దర్ చలనచిత్ర అవార్డులను ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కమిటీ సభ్యులు, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో గద్దర్ అవార్డుల కమిటీ శనివారం నాడు సమావేశంఅయింది. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ నిబంధనలపై కమిటీ ఈ భేటీలో చర్చించింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందిస్తామన్నారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా,సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం,మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఫీచర్ సినిమాలు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు తదితర వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని నిర్ణయించారు. అవార్డుల్లో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందజేయనున్నట్లు చెప్పారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క తెలిపారు.

## కుంభమేళాలో భారీ అగ్నిప్రమాదం...

**పరుగులు పెట్టిన భక్తులు!**

**అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కొనసాగుతున్న మహా కుంభమేళా**

**గంగానది తీరం వెంట టెంట్ సిటీలో ప్రమాదం**

**సిలిండర్లు పేలడంతో దగ్ధమైన గుడారాలు**



*ప్రయాగరాజ్,జనవరి,19 : ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక అయిన మహా కుంభమేళాలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో గంగానది తీరం వెంట ఏర్పాటు చేసిన టెంట్ సిటీలో ఈ ఘటన జరిగింది. గుడారాల్లో వంట కోసం తెచ్చుకున్న గ్యాస్ సిలిండర్లు పేలడంతోనే ఈ అగ్ని ప్రమాదం జరిగినట్టు గుర్తించారు. సమీపంలోని గుడారాలకు ఈమంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే గుడారాల వద్దకు చేరుకుని మంటలను ఆర్పివేశారు.*

పరుగులు తీసిన భక్తులు


అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న మహా కుంభమేళాలోని టెంట్‌సిటీ 19వసెక్టార్ లో ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రెండు గ్యాస్ సిలిండర్లు పేలడం, ఒక్కసారిగా మంటలు, నల్లటి పొగ కమ్ముకోవడంతో భక్తులు భయంతో పరుగులు పెట్టారు. సుమారు 15 నుంచి 18 గుడారాలు పూర్తిగా దగ్ధమైనట్టు భావిస్తున్నారు.

పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. ఆ చుట్టుపక్కల గుడారాల నుంచి భక్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తొలుత గీతాప్రెస్ కు చెందిన టెంట్లలో మంటలు చెలరేగాయని... ప్రాణనష్టం జరిగినట్లు సమాచారమేదీ లేదని మహా కుంభమేళా డీఐజీ వైభవ్ కృష్ణ తెలిపారు.

## భారత్‌లో ట్రంప్ పర్యటన..?

**మరికొన్ని గంటల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణ స్వీకారం**

**భారత్ పర్యటనపై సలహాదారులతో చర్చించిన ట్రంప్**



న్యూఢిల్లీ,జనవరి,19 : డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా మరికొన్ని గంటల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బాధ్యత స్వీకరణ అనంతరం ట్రంప్ భారత్‌లో పర్యటించాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. చైనాలోనూ ట్రంప్ పర్యటించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తాను అధికారం చేపట్టాక చైనా దిగుమతులపై సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో బీజింగ్‌తో తన సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందులో భాగంగా బాధ్యతల స్వీకరణ అనంతరం చైనాలో పర్యటించనున్నారని తెలుస్తోంది. భారత్?లో పర్యటించే అంశంపై ట్రంప్ సలహాదారులతో చర్చలు జరిపినట్లుగా తెలుస్తోంది.

## కొమురవెల్లి మల్లన్న జాతర ప్రారంభం

**సంక్రాంతి తర్వాత మొదటి ఆదివారం ప్రారంభం**

**ఉగాదికి ముందు ఆదివారం ముగియనున్న జాతర**

**స్వామి వారి దర్శనం కోసం తరలి వచ్చిన భక్తులు**



కొమురవెల్లి ,జనవరి,19,తెలంగాణ పత్రిక: కొమురవెల్లి మల్లన్న జాతర ఆదివారం ప్రారంభమైంది. సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర ఘనంగా ప్రారంభమైంది. రెండు నెలల పాటు ఈ జాతర జరగనుంది. సంక్రాంతి పండుగ తర్వాత మొదటి ఆదివారం కావడంతో మల్లికార్జున స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ప్రారంభమైన జాతర ఉగాదికి ముందు వచ్చే ఆదివారం (మార్చి 23న) ముగియనుంది. ఈ ఆలయంలో ప్రతి ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పిస్తారు. పట్నం వేసి స్వామి వారి కల్యాణం జరిపించి మొక్కు తీర్చుకుంటారు. తెలంగాణ,ఏపీతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా వేలాది భక్తులు తరలి వస్తారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాజగోపురం పక్కన ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వాటిపై చలువ పందిళు వేయించారు. కొత్తగా నిర్మించిన ప్రసాదాల విక్రయం, ఆర్జిత సేవల రసీదుల అందజేత కేంద్రం వద్ద పక్కా క్యూలైన్లు నిర్మించారు.

## ఎంపీ అరవింద్ తండ్రి చాటు కొడుకుగా ఉండేవాడు

## - ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



(తెలంగాణ పత్రిక బ్యూరో ) జనవరి19

జనవరి 16న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ల తో కలిసి నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డును కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్‌గా ప్రారంభించారు. పసుపు బోర్డ్ ప్రారంభ కార్యక్రమం పై ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. పసుపు బోర్డును స్వాగతిస్తున్నాం.ప్రారంభ కార్యక్రమంపై మాకు అభ్యంతరం ఉంది.పసుపు బోర్డ్ ప్రారంభోత్సవం ఒక పార్టీ కార్యక్రమంలా ఉంది.మేం స్థానిక ప్రజా ప్రతినిధులం. మాకు ఆహ్వానాలు అందలేదు. 2014 నుంచి 2018 వరకూ పసుపు బోర్డు కోసం నేను పార్లమెంట్ వేదికగా పోరాటం చేశాను.పాలిటిక్స్ కోసం పసుపు బోర్డు ఏర్పాటు కాకపోతే దిగుమతులు ఆపాలి. రూపాయలు 15 వేల మద్దతు ధర పసుపు రైతులకు ఇవ్వాలి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వెల్పూరులో ఉన్న 40 ఎకరాల స్పైసెస్ బోర్డు స్థలంలో పసుపు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.జక్రాన్ పల్లి వద్ద ఎంపీ ధర్మపురి అరవింద్ ఎయిర్ పోర్ట్ తీసుకురావాలి. కంబోడియా మలేషియా లాంటి దేశాల నుంచి తక్కువ క్వాలిటీ ఉన్న పసుపు దిగుమతులు అవుతున్నాయి. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ను రెండు సార్లు కలిశాను. బోర్డుతో పాటు మద్దతు ధర ఉంటేనే రైతుకు న్యాయం జరుగుతుందని గతం నుంచి డిమాండ్ చేస్తున్నాను. ధర్మపురి అరవింద్ తండ్రి చాటు కొడుకుగా ఉండే వారు. అలాంటి వ్యక్తి తన వల్లే పసుపు బోర్డు వచ్చిందనడం హాస్యాస్పదం. స్పైసెస్ రీజినల్ కార్యాలయం తీసుకొచ్చి ఆనాడు తాను అంబాసిడర్ కారు అడిగితే ప్రధాని మోదీ బెంజ్ కారు ఇచ్చారని అన్నారు.మరి ఇప్పుడు ఏం అంటారు. పసుపు బోర్డు ఒక్కటే కాదు త్రిముఖ వ్యూహం ఉండాలి అని కవిత సూచించారు.



## ఇంటి పైకప్పు మీద పడ్డ భారీ శాటిలైట్

**భారీ శబ్దం రావడంతో భయందోళనకు గురైన స్థానికులు**

(తెలంగాణ పత్రిక బ్యూరో ) జనవరి19

కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లాలో గలజలసంగి గ్రామంలోఓ ఇంటి పైకప్పు మీద పడ్డ భారీ శాటిలైట్ పేలోడ్ బెలూన్.అందులో ఓ భారీ మెషీన్‌ఉండటం,అలాగే రెడ్ లైట్ ఒకటి వెలుగుతుండటంతో గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు.అందులో ఉన్న లెటర్ ద్వారా ఆ బెలూన్‌ను టాటాఇన్సిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టి ఐ ఎఫ్ ఆర్)హైదరాబాద్ నింగిలోకి వదిలినట్టు పోలీసులు గుర్తించినారు. బెలూన్‌ను వాతావరణంపై అధ్యయనం కోసం విడుదల చేశారని,దాని కారణంగా ఎలాంటి డ్యామేజ్ జరగలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

## జూనియర్ లెక్చరర్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్

**ఈ నెల 21 నుంచి ధ్రువపత్రాల పరిశీలన..!**




(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి19

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అధ్యాపకుల పోస్టులకు సంబంధించి ఇటీవల రాత పరీక్ష ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. జాబితాల్లో ఎంపిక చేసిన వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నారు. జనవరి 21 నుంచి 31వ తేదీ వరకు సంబంధిత సెంటర్‌లో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది.

ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ షెడ్యూల్ జారీ చేసింది.

నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు వెనుక ఉన్న ఎంఏఎం మోడల్ జూనియర్ బాలికల కాలేజీలో ధ్రువపత్రాల పరిశీలన జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అధ్యాపకుల జాబితాను ఇంటర్ విద్యాశాఖకు తాజాగా అందజేసింది.

కాగా మొత్తం 1392 పోస్టులకు గానూ ఈ నియమక ప్రక్రియ కొనసాగుతుంది. జూనియర్ లెక్చరర్ పోస్టులకు 2022లో నోటిఫికేషన్ ఇవ్వగా ఇన్నాళ్లు నియామక ప్రక్రియ నానుతూ వచ్చింది. కొన్ని పోస్టులపై కేసుల వల్ల అందరినీ కాకుండా కొందరికే ధ్రువపత్రాల పరిశీలన జరపనున్నారు.దీనిలో భాగంగా

1,288 మందికి జనవరి 21 నుంచి ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నారు. దీని అనంతరం మరో 210 మంది డిగ్రీ అధ్యాపకులకు సీఎం రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు అందజేయనున్నారు. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణఆదిత్య వెల్లడించారు. కోర్టు కేసుల అనతరం మిగిలిన జూనియర్ లెక్చరర్ అభ్యర్థులకు కూడా ధృవపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## సౌదీలో వారం రోజుల్లో 21,485 మంది అరెస్ట్..!



(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి19

సౌదీ అరేబియా భద్రతా దళాలు గత వారం రోజుల్లో మొత్తం 21,485మంది అక్రమ నివాసితులను అరెస్టు చేశాయి. ఈ మేరకు అంతర్గత మంత్రిత్వ శాఖ వెల్లడించింది.అరెస్టయిన వారిలో 13,562 మంది రెసిడెన్సీ చట్టాన్ని ఉల్లంఘించినవారు, 4,853 మంది సరిహద్దు భద్రతా చట్టాన్ని ఉల్లంఘించినవారు, 3,070 మంది కార్మిక చట్టాన్ని ఉల్లంఘించినవారు ఉన్నారు. సౌదీ సరిహద్దులు దాటలను చూసినవారు 1,568 అరెస్టయ్యారు. వీరిలో 47 శాతం మంది యెమెన్ జాతీయులు, 50 శాతం ఇథియోపియన్ జాతీయులు, మూడు శాతం ఇతర జాతీయులకు చెందినవారు ఉన్నారు. అక్రమ నివాసితులకు సహకరించిన 16 మందిని కూడా అరెస్టు చేశారు.ఇప్పటివరకు మొత్తం 25,164 మంది ఉల్లంఘించినవారు ప్రయాణ పత్రాలను పొందేందుకు వారి దౌత్య కార్యాలయాలకు సిఫార్సు చేయగా, 2864 మందిని ప్రయాణ రిజర్వేషన్‌లకు సిఫార్సు చేయగా, 11,955 మందిపై బహిష్కరణ వేటు వేశారు. చట్టాలను ఉల్లంఘించి అక్రమార్కులకు సహాయం అందించిన వారికి గరిష్టంగా 15 సంవత్సరాల జైలు శిక్షతోపాటు ఎస్ ఆర్ 1 మిలియన్ వరకు జరిమానా విధించబడుతుందని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. మక్కా, రియాద్, తూర్పు ప్రావిన్స్‌లోని ప్రాంతాలలో 911 నంబర్‌కు, కింగ్‌డమ్‌లోని మిగిలిన ప్రాంతాలలో 999, 996 నంబర్‌ల ద్వారా ఉల్లంఘనలను నివేదించాలని మంత్రిత్వ శాఖ ప్రజలను కోరింది.

## హెల్మెట్ ధరించి వాహనం నడపాలి...



**- ముస్తాబాద్ మండల ఎస్ ఐ సిహ్ గణేష్.**

ముస్తాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక)హెల్మెట్ ధరించి బైక్‌ను నడపాలి అని ముస్తాబాద్ మండల ఎస్ ఐ గణేష్ అన్నారు.ముస్తాబాద్ మండలం లో పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ %%% ప్రతి ప్రాణం ఎంతో విలువైందన్నారు. తలకు రక్షణ కవచం హెల్మెట్ అని చెప్పారు. ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు తల భాగం కు దెబ్బలు తగిలి మృతి చెందిన సంఘటన నిత్యము జరుగుతుంది అని తెలిపారు.ఈ ర్యాలీ ని రాజీవ్ గాంధీ ప్రధాన చౌక్ ప్రధాన రహదారి పై బైక్ ర్యాలీ చేసి వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ గణేష్,ఏళ్ళ బాల్ రెడ్డి,సద్ది మధు,కరెట్ల కొండల్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు మీరిదొడ్డి భాను,ఉచ్చిడి బాల్ రెడ్డి,కొల్ల కృష్ణ,తోట ధర్మేందర్,వరి వెంకటేష్,తాళ్ల విజయ్,రంజాన్ నరేష్,శీల ప్రశాంత్, పోలీస్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) జనవరి 19అలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు 1989-90 సంవత్సరం బ్యాచ్ పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళనం ఇమిడి నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది.ఇక్కడ విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ స్థాయిలో ఉన్నవారు అందరూ హాజరయ్యారు.35 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నాము.చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.తమకు విద్యను బోధించిన సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ....నాటి గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు.మాకు విద్యను నేర్పిన గురువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

## లయన్స్,సూర్య క్లబ్ సంయుక్తంలో ఉచిత హెల్త్ క్యాంప్






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 19యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో ఆదివారం నాడు ప్రముఖ వ్యాపార వేత్త పద్మశాలి గ్రామశాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.టంగుటూరు గ్రామ ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం న్యూరో,జనరల్,స్కిన్,యురాలజిస్ట్,గైనకాలజిస్ట్, పిల్లల కు సంబంధించిన వైద్య బృందం వారు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన సలహాలను సూచనలను అందజేశారు.ఉచితంగా బీ.పీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.ఈ సంధర్భంగా ఎం.పీ.టి.సి జూకంటి అనురాధ అనిల్ మాట్లాడుతూ.తమ గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందులు అందించినందుకు లయన్స్ క్లబ్ జనగామ,కింగ్స్ లయన్స్ క్లబ్ జనగామ సూర్య వారికి మరియు పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మినారాయణ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలనీ కోరారు.

# చేతులు తడిస్తేనే మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు

# మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వారికి ఉద్యోగాలు ఇవ్వాలి

(సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 19)మెడికల్ కళాశాలలో నిబంధనలు పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి డిమాండ్కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కింద చేపడుతున్న నియామకాల్లో నిబంధనలు పాటించని అధికారులను ఉద్యోగం నుంచి తొలగించాలని అందులో పని చేసిన వారికి ఉద్యోగాలు కల్పించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం స్థానిక సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారులి ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఏజెన్సీలకు వత్తాసు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్నవారికే ఉద్యోగాలివ్వడం చాలా దారుణమన్నారు. మెడికల్ కళాశాలలో ఉద్యోగాలు రావాలంటేనే అధికారులకు చేతులు తడిస్తే తప్ప ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు అందులో పని చేస్తున్న కార్మికులను కాదని అధికారులు కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వాళ్లకి అనుకూలంగా ఉన్నవారికి డబ్బులు ఇస్తేనే ఉద్యోగం ఇస్తున్నారని ఆయన అన్నారు మార్పు అంటే ఇదేనేమో అని అన్నారు ఆస్పత్రిలో కొన్నేళ్లుగా పనిచే స్తున్న కార్మికులను కాదని ఇతరులకు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలివ్వడం అన్యాయమని దుయ్యబట్టారు ఔట్సోర్సింగ్ కింద ఉద్యోగాలు పేరుమీద నోటిఫికేషన్ వేయకుండా ఎలా రిక్రూట్మెంట్ చేస్తారని అన్నారు అధికారులు ఎవరికి చెప్పకుండా కాంట్రాక్టర్లకు వత్తాస్తు పలుకుతూ వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇవ్వడం ఏంటని అన్నారు కార్మికులకు మేలు చేయాల్సిన అధికారులే ఇలా చేయడం ఏంటని అన్నారు నోటిఫికేషన్ వేయకుండా ఉద్యోగాలు తీసుకున్న వారిని రా తొలగించి వారి స్థానంలో అందులో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులను తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులందరూ ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు ఇప్పటికైనా కళాశాల అధికారులు పద్ధతి మార్చుకోవాలని ఆయన అన్న లేనిపక్షంలో భవిష్యత్తులో ఏమన్నా జరుగుతే దీనికి బాధ్యత మెడికల్ కళాశాల అధికారులు వహించాల్సి వస్తుందని అన్నారు . ప్రభుత్వం స్పందించి వెంటనే నియామ కాల్లో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని లేదా పోరాటం మరింత తీవ్రతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు సదా నందం, మహేందర్, నాగరాజు, సునీత, లక్ష్మణ్, శ్రీనివాస్, నాగార్జున, భాగ్యలక్ష్మి, భార్గవి తదితరులు పాల్గొన్నారులి







# అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలి...

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ**

**- మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**



సిరిసిల్ల, జనవరి19,(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపు సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ, ఇతర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఆదివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు ఇప్పటికీ కార్డు లేని వారు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. అలాగే కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేస్తారని వివరించారు. ఈ అంశాలపై ఎలాంటి అపోహలు అవసరం లేదని స్పష్టం చేశారు. ఇది నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ అందజేస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకోని వారు ఉంటే అర్జీలు ఇవ్వాలని అధికారులు సర్వే చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారని వివరించారు. ఇది కూడా నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పంపిణీలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

### వ్యవసాయ యోగ్యం కానీ భూములు గుర్తించాలి...

జిల్లాలో వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించాలని ఆయా శాఖ అధికారులు కలెక్టర్ ఆదేశించారు. సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అందుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ఆయా మండలాల్లో వ్యవసాయ యోగ్యం కాని భూములను రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేసి గుర్తించాలని మిగతా శాఖ అధికారుల నుంచి సమాచారం తీసుకుని భూములను పక్కాగా గుర్తించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారుల వద్ద పంట సాగు వివరాలు, తహసీల్దార్లు వద్ద నాల భూముల కన్వర్షన్ వివరాలు పరిశీలన చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులందరికీ అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు.

### కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం..

దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు వివరాలను గ్రామసభలు నిర్వహించి గ్రామ సభలో చర్చిస్తామని, దరఖాస్తు చేసుకోని వారికి



కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎస్ డీసీ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**- సమాజ సేవలో వాసవి క్లబ్ ముందుండాలి.**

**- వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణి కుంట్ల శ్రీనివాస్.**



హుజురాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్ గవర్నర్ ఇల్లందుల కిషన్ హాజరయ్యారు. అనంతరం వాసవి మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, జమ్మికుంట వాసవి క్లబ్ నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా అయితు రమేష్ ప్రధాన కార్యదర్శిగా గుడివాడ వెంకట సతీష్ కోశాధికారిగా రేణిగుంట రాజు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ సేవలో వైశ్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవ చేయడంలో వైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన కమిటీ గా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ సేవలను పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశాన్ని కల్పించిన వాసవి క్లబ్ కుటుంబ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. మాకు అప్పగించిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తామని వాసవి క్లబ్ సేవలను పదిమందికి ఉపయోగపడేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. వాసవి క్ల బ్ సభ్యుల సహకారంతో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ ఆధ్వర్యంలో అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్



కోశాధికారి రేణిగుంట్ల రాజు తోపాటు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్ రీజినల్ చైర్మన్ అయిత రమాదేవి జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ గందే ప్రవీణ్ జాంసాని రమేష్ రావికంటి నీలకంఠం రావికంటి మధుబాబు జిల్లా చైర్మన్ గుండా కేదారి జోనల్ చైర్మన్ సుద్దాల శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్ తోపాటు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థలో వేతన రహిత శ్రమ

ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తిలో ఇమిడి ఉండే వేతన, వేతన రహిత శ్రమ పెట్టుబడి సంచయానికి దోహదం చేస్తుంది. సరుకులు, సేవల ఉత్పత్తికి అవసరమైన శ్రామికశక్తి ఒనగూడడానికి సామాజిక పునరుత్పత్తి సంవిధానం తోడ్పాటు ఇస్తుంది. భారీ ఎత్తున జరిగే సరుకుల ఉత్పత్తిని పెట్టుబడిదారీ వ్యవస్థగా నిర్వచిస్తుంటారు. శ్రామికశక్తిని సరుకుగా మార్చడం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. ఈ క్రమంలో సమాజంలోని శ్రామికులు నిస్సహాయంగా తయారయ్యే పరిస్థితులను నిరంతరాయంగా సృష్టిస్తూ ఉంటుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకున్నందుకు బదులుగా జీతం స్వీకరిస్తారు. కాబట్టి ఇది చెల్లుకు చెల్లు అన్న రీతిలో ఎంత మాత్రం నిర్బంధపూరితం కాని సర్వసా ధారణ అంశంగా పైకి కనబడుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు ఎవరి ఆధీనంలో ఉంటాయో ఆ యాజమానులకు అదనపు విలువ గడించి పెట్టేలా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తారు. యజమానులు లాభాలు, సంపదా పోగేసుకుంటూ ఉంటే కార్మికులు మాత్రం నానాటికీ పేదరికంలోకి జారిపోతూ ఉంటారు. ఉత్పత్తి సాధనాల మీద కార్మికులను హక్కులు లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆదిమ పెట్టుబడి సంచయం ద్వారా అంటే నిర్బంధపూరిత విధానాల ద్వారా శ్రామికులను నిస్సహాయంగా మార్చడం అనేది ఇంకో పద్ధతి. ఇందులో ప్రత్యక్ష ఉత్పత్తిదారుడిని బలవంతంగా ఉత్పత్తి సాధనాల నుండి వేరు చేసి, ఈ ఉత్పత్తి సాధనాలను పెట్టుబడిగా మలిచి కార్మికులకు తమ శ్రమశక్తిని అమ్ముకోవడం మినహా మరో గత్యంతరం లేని పరిస్థితి సృష్టిస్తారు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికీకరణ ప్రధాన ధోరణిగా కొనసాగుతుంది. అంటే కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకుని బదులుగా జీతాలు అందుకుంటారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ముదిరాక శ్రామికీరణ మూలంగానే కార్మికులు నిస్సహాయులుగా మారతారని అనుకోనక్కరలేదు. ఎందుకంటే పెట్టుబడి ప్రత్యక్షంగా కార్మికులను పనిలో పెట్టుకోదు. అయితే పెట్టుబడి సంచయం జరిగే క్రమంలో శ్రమశక్తిని కల్పించడానికి కూడా శ్రమ చెయ్యాల్సి ఉంటుంది. ఈ శ్రమ వేతన రహిత శ్రమ కాబట్టి దీనికి పెద్దగా గుర్తింపు ఉండదు. వంట చెయ్యడం, పిల్లలను సాకడం, ఇంట్లో ముసలివాళ్ళకు సేవ చెయ్యడం, కుటుంబంలో సభ్యులందరి మంచి చెడ్డలు చూసుకోవడం ఇవన్నీ ప్రతి ఇంట్లో ఆడవాళ్ళు చేసే పైసా ప్రతిఫలం లేని చాకిరేయే. ఇది ఇంటి పని అని సరిపెడుతున్నారు. కానీ ఇది వేతన రహిత శ్రమ అని వర్ధమాన దేశీల్లోనే కాదు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ గుర్తిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. 'కుటుంబ ఆదాయం' అనేది విచ్ఛిన్నం కావడం, సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, మానవ శ్రమకు బదులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో అటు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ, ఇటు వర్ధమాన దేశాల్లోనూ వివిధ తరగతుల్లో వేర్వేరు కారణాల రీత్యా వేతన రహిత శ్రమ పెరుగుతూ వస్తున్నది. పెట్టుబడి సంచయానికి ఉత్పత్తి, వినియోగం ఈ రెండూ కీలక అవసరాలే. పెట్టుబడిదారులు ముడిసరుకులు, యంత్రాలు, కార్మికుల శ్రమను కొనుగోలు చేయడానికి పెట్టుబడి పెడతారు. ఉత్పత్తి అయ్యే క్రమంలో అదనపు విలువ ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు ఒనగూరుతాయి. అయితే ఈ లాభం పెట్టుబడిదారుడి సొంతం కావాలంటే ఉత్పత్తి అయిన సరుకు మార్కెట్‌లో అమ్ముడుపోవాలి. ఇది జరగాలంటే వాణిజ్య పెట్టుబడి అంటే వాణిజ్యపు ప్రకటనలు, సరుకులు, అమ్మే వ్యాపారులు అవసరం. ఉత్పత్తి అయిన సరుకులు మార్కెట్‌లో అమ్ముడయ్యేందుకు వీలుగా పెట్టుబడిదారుడు వాణిజ్య అవసరాల కోసం అదనపు విలువలో కొంత భాగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియలో శ్రమశక్తి ఇమిడిపోయింది. పెట్టుబడిదారుడు అదనపు విలువను లాభంగా మార్చుకోవడంలో నష్టాన్ని నివారించుకోవడానికి గాను వేతన శ్రమకు బదులు వేతన రహిత శ్రమను వినియోగించుంటారు. కుటుంబ వేతనం విచ్ఛిన్నం కావడంతో ఒక్క జీతంతో కుటుంబ పోషణ గడిచే పరిస్థితి ఉండదు. పూట గడవడం కోసం ఇంట్లో ఆడవాళ్లు కూడా పని వెతుక్కోవాల్సి వస్తుంది. లేదా ఇంట్లో మగ మనిషి పని కోసం పరాయి ఊళ్లోకి వలస వెళితే, మహిళలు ఇంటిపట్టునే ఉండి కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ వేతనరహిత శ్రమ చేయాల్సి వస్తుంది. పట్టణ ప్రాంతాల్లో కూడా వినియోగక్రమంలో కొనుగోలుదారులు వేతనరహిత శ్రమను అందించడం గణనీయంగా పెరిగింది. తద్వారా పెట్టుబడిదారు వాణిజ్య పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుంటాడు. బట్టల షాపుల్లో, డిపార్ట్‌మెంట్ స్టోర్లలో ఇతరేతర షోరూముల్లో సేల్స్ సిబ్బందిని గణనీయంగా తగ్గించివేశారు. వెండింగ్ మిషన్లు, టెల్లర్ కౌంటర్లు ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు సెల్ఫ్ సర్వీస్ అలవర్చడం ద్వారా రిటైల్ ఖర్చులు తగ్గించుకుంటున్నారు. అంటే వేతన రహిత శ్రమను ప్రజాక్షేత్రంలో కూడా విస్తృతపరిచి అమ్మకాల వ్యయాన్ని తగ్గించుకుంటున్నారు. వాస్తవం ఏమిటంటే వివిధ రూపాల్లో వేతనరహిత శ్రమను పెంపొందిస్తున్నా తద్వారా ప్రత్యక్షంగా లాభాలను ఉత్పత్తి చేయలేరు. వేతన కార్మికుల నుండి ఎంత ఎక్కువగా శ్రమ దోపిడి చేస్తే అంత ఎక్కువ అదనపు విలువను పిండుకుంటుంది పెట్టుబడి. అయితే వివిధ రూపాల్లోని వేతన రహిత శ్రమ%ఔ%శ్రమ శక్తిని మరింత చౌకగా మారుస్తుంది. అలాగే పంపిణీ వ్యయాన్ని తగ్గించి మరింత అదనపు విలువ పిండుకోవడానికి వీలవుతుంది. వేతన కార్మికుల సంఖ్యను తగ్గించే, వేతనరహిత శ్రమను అందించే మిషన్లు ప్రవేశపెట్ట డం ద్వారా తగ్గించుకుంటూ పోవడంద్వారా నిరుద్యోగం ప్రబలడానికి, కార్మికుల ఉమ్మడి బేరసారాల శక్తి తగ్గిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి వేర్వేరు పరిస్థితులలో వేతనశ్రమ, వేతన రహిత శ్రమ మధ్య ఉన్న చలన సూత్రాలను పెట్టుబడి సంచయ స్వభావం నిర్ణయిస్తుంది. లాభాల హెచ్చింపుకు దోహదం చేస్తుంది. వర్ధమాన దేశాల్లోని స్వయం ఉపాధి కార్మికులు చౌక మార్కెట్లలో అమ్ముడుపోయే సరుకులు, సేవలు ఉత్పత్తి చెయ్యడం ద్వారా శ్రామికశక్తి పునరుత్పాదకతకు అవసరమయ్యే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చూస్తారు. అలాగే సంఘటిత రంగంలో కాంట్రాక్టీకరణ ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. తద్వారా ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తి రంగాల రెండింటికీ వేతనేతర శ్రమ తోడ్పాటు ఇస్తుంది. వేతన శ్రమ, వేతనేతర శ్రమలు ప్రధాన వేతన ఆదాయానికి ఎలా తోడ్పడతాయనేది ఆయా వర్గాల వారీగా, వేర్వేరుగా ఉంటుంది. శ్రామిక కుటుంబాలలో కుటుంబ వేతనం మీద అంటే ఒక వేతనం మీద ఆధారపడి కుటుంబ పోషణ గడిచే పరిస్థితి లేదు. నిజ వేతనాలు స్థంభించిపోవడమో, దిగజారి పోవడం మూలంగానో కుటుంబ పోషణ కోసం మహిళలు కూడా శ్రామిక శక్తిలో భాగస్వామ్యం కావడం నానాటికీ పెరుగుతూ వస్తుంది. ఈ విధంగా కుటుంబంలో ఇద్దరూ పని చేయాల్సి రావడంతో వేతన రహిత శ్రమ అంటే ఇంటి పనులు, బిడ్డల సంరక్షణ వంటి బాధ్యతలు పలుచబడతాయి. ఉన్నత మధ్య తరగతి వర్గాల్లో ఈ పనులు చేసేందుకు పని మనుషులను పెట్టుకుంటారు.

# 24 గంటల్లో హత్య కేసుని ఛేదించిన నిర్మల్ పోలీసులు

**- నేరం చేసిన వారు నిర్మల్ పోలీసులనుండి తప్పించుకోలేరు-ఎస్పీ డా. జానకి షర్మిల**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 19:- అత్యంత కిరాతకంగా చంపబడిన 13 ఏళ్ల బాలుని మృతి వల్ల వింతరకమైన కేసు బయటకి వచ్చింది. ప్రస్తుతకాలంలో అమ్మాయిలకే భరోసా లేదని బయట జనాలు అంటుంటే ఇలా అబ్బాయిలకి కూడా రక్షణ లేకుండా పోతోంది అనడానికి నిదర్శనం ఈ కేసు. ఆడ మగ అనే తేడా లేకుండా మృగాళ్లలాగా మారుతున్న మానవమృగాలు జనసంచారం చేస్తూ ఇలాంటి దారుణాలకి ఒడిగట్టడం సమాజం తలదించుకునేల ఉంది. అలా చిట్యాల గ్రామ శివారులో చింతల చెరువు వద్ద బండరాయి తో మోదడం వల్ల చనిపోయిన రిషి అలియాస్ ప్రశాంత్ (13) ని చూసి స్థానికులు తన తల్లి రాజమణి కి తెలపడంతో గత సంవత్సరం భర్త చనిపోయిన రాజమణి కి ఇప్పుడు ఒక్కగానొక్క కొడుకు కూడా లేకుండా పోయాడనీ బోరున విలపిస్తు పోలీసులకి సమాచారం ఇవ్వడంతో వెంటనే నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కంప్లయింట్ చేయటం తదనంతరం కేసు నమోదు చేసిన ఎస్ఐ లింబాద్రి వెంటనే నిర్మల్ ఎస్పీ రాజేష్ మీనా కి తెలియజేయడం. తక్షణమే స్పందించిన ఏ.ఎస్పి ఎస్పికి వివరాలు తెలియజేసారు. అలా శనివారం ఉదయం ఈ కేసు వివరాలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపిఎస్ స్వయంగా సంఘటన స్థలానికి వెళ్లి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ని మరియు సీసీఎస్ తో పాటు నాలుగు ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి రాజేష్ మీన ఐపిఎస్ కి సూచనలు ఇస్తూ ఈ కేసుని చేదించేవరకు పర్యవేక్షించారు. డాగ్ స్క్వాడ్ ద్వారా కొన్ని అనుమానాలు తలెత్తడంతో. వెంటనే స్పందించిన ఏ.ఎస్పి సూచనల మేరకు ఒక అనుమనితుడిని పట్టుకుని విచారణ చేయగా తానే నేరం చేసినట్లు ఒప్పుకోవటం జరిగింది. అదే గ్రామానికి చెందినా తోకల రాజేశ్వర్ కి "హెూమోసెక్స్" అలవాటు ఉండడం వల్ల. కామవాంఛ తీర్చుకోవటం కోసం 17-01-2025 రోజున అర్ధ రాత్రి సమయంలో చిట్యాల గ్రామనికి చెందిన 13 ఏళ్ళ బాలుడిపై అత్యాచారానికి పాల్పడ్డట్లు నిందితుడు తెలిపాడు. మళ్లీ ఈ విషయం ఎవరికైనా తెలుస్తుందని భయపడి మద్యం మత్తులో ఆ బాలున్ని అతి కిరాతకంగా బండరాయితో కొట్టి దారుణంగా హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ఏ.ఎస్పి నేతృత్వంలోని టీం మరియు జిల్లా డాగ్ స్క్వాడ్, క్రైం టీం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తుడిని హత్య జరిగిన కొద్దీ గంటలలో అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. ఈ కేసులో సూచనలు , సలహాలు అందించిన అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పి రాజేష్ మీన ఐపిఎస్ , ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సి.సి.ఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణ , ఎస్ఐ లు లింబాద్రి, సందీప్, సాయి కిరణ్, మరియు డాగ్ స్క్వాడ్ సిబ్బంది లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ అభినందించారు.






# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు కాంగ్రెస్ కమిటీలుగా ఉన్నాయి

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19నిజామాబాద్ ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమన్వయ సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు...

**ఇందిరమ్మ ఇండ్లు...**

అర్బన్ నియోజకవర్గంలో గత 11 సంవత్సరాలనుండి ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని నాగారంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయన్నారు.హౌసింగ్ మంత్రి పోగులేటి దసరాకే ఇండ్లు ఇస్తామని సంక్రాతి వచ్చిన మోక్షం లేదన్నారు.వాటి మరమ్మత్తులకు సరిపడా నిధులు కేటాయించి %+ూ% కి వ్యతిరేకంగా జరిగిన జాబితాను రద్దు చేసి అర్హులైన జాబితాను %+ూ% ప్రకారం ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని ఇప్పుడు మొదట జాగా ఉన్నవాళ్ళకే అనడం వల్ల అర్బన్ లో కేవలం 1600 లబ్దిదారులను మాత్రమే గుర్తించారని అన్నారు.జాగా లేని పేద %డ% మధ్యతరగతి వాళ్ళు చాలా మంది ఉన్నారని వారికీ నష్టం జరగకుండా వారికీ మొదటి దశలోనే వారికీ న్యాయం చేయాలన్నారు అలాగే అర్బన్ నియోజకవర్గనికి 7వేల ఇండ్లు మంజూరు చేయాలనీ ఇదే విషయం పై అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందని గుర్తుచేసారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు కాంగ్రెస్ కమిటీలుగా ఉన్నాయని అన్నారు కమిటీల్లో ప్రతిపక్షలకు సమూచిత అవకాశం కల్పించడం వల్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని అన్నారు.

**కొత్త రేషన్ కార్డులు..**

కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియలో ప్రభుత్వం ఆంక్షల పేరుతో కోతలు పెడుతుందని అన్నారు,ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకానికి రేషన్ కార్డు ప్రామాణికంగా తీసుకుంటారు కాబట్టి కోతలు పెట్టి గరిబోళ్ల కడుపు కొట్టొద్దని మంత్రిని కోరారు.అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు రేషన్ కార్డులు కట్ చేయకుండా కొత్తవారికి కూడా జారీ చేయాలనీ సూచించారు.ఫోర్ వీలర్ వాహనాదారులకు రేషన్ తొలగించడం, కొత్తవి జారి చేసే విషయంలో సొంత క్యాబ్, ఆటో నడుపుకునే వారిని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు,ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులకు, మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులకు ప్రభుత్వం నుండి ఎంపిక చేసి వచ్చిన జాబితాకు చాలా తేడా ఉందన్నారు దీని ద్వారా అర్హులైన లబ్దిదారులు నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. రైతు భరోసా రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 15 వేలు ఇవ్వాలని సూచించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రైతు కూలీలకు ఇస్తామన్నా 12వేలు ఎటువంటి ఆంక్షలు లేకుండా అర్హులైన వారందరికీ అందేల చర్యలు తీసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్, జాబ్ కార్డు మంజూరు జరగలేదని అన్నారు జాబ్ కార్డు లేని కూలీలు వేల సంఖ్యలో మంది ఉన్నారని వారిని కూడా దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికై వినతులు నగరంలో శిథిలావస్థలో ఉన్న బస్టాండ్ ను ఆధునిక హంగులతో పునర్ నిర్మించాలని ఆధునిక సౌకర్యాలు వైటింగ్ హాల్,డిజిటల్ స్క్రీన్, పార్కింగ్, సెక్యూరిటీ,వంటి సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందించారు, నియోజకవర్గనికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయాలనీ అలాగే నియోజకవర్గనికి రావలిసిన సిడిఎఫ్ ఫండ్ విడుదల చేయాలనీ ఇదే అంశం ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకుపోవడం జరిగిందని సీడీఫ్ తో పాటు స్పెషల్ ఫండ్ వంద కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజురు చేయాలనీ మంత్రి జూపల్లికి వినతిపత్రం అందించారు.





# దిగుమతులు తగ్గిస్తేనే పసుపు రైతులకు మేలు....

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19 జిల్లాకు పసుపు బోర్డు రావడం అభినందనీయమని.. కానీ విదేశీ దిగుమతులను తగ్గిస్తేనే రైతులకు మేలు జరుగుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. గత పదేళ్లలో దిగుమతులు రెట్టింపయ్యాయని.. కేంద్రం వెంటనే స్పందించి నియంత్రించాలని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ఎంతో ముఖ్యమైన బోర్డు ప్రారంభోత్సవానికి కనీసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి, స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఐదేళ్లలో సుమారు 30 సార్లు ప్రధాని, కేంద్ర మంత్రులకు లేఖలు రాశానన్నారు. బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు మద్దతు ధర రూ.15వేల కల్పించాలని పోరాడానన్నారు.పసుపు బోర్డు అంబాసిడర్ అయితే ఎందుకిచ్చినట్లు..!స్పైసిస్ బోర్డు బెంజ్ కారు లాంటిదని.. పసుపు బోర్డు అంబాసిడర్ లాంటిదని గతంలో ఎంపీ అర్వింద్ అన్నారని గుర్తు చేశారు. పసుపు బోర్డు అంబాసిడర్ అయితే ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. అర్వింద్ 2019లో ఎన్నికలకు ముందు తాను గెలిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు తీసుకొస్తానని బాండ్ పేపర్ రాసిచ్చాడని గుర్తు చేశారు. గెలిచిన తర్వాత పసుపు బోర్డు కంటే స్పైసిస్ బోర్డు బాగుంటుందని రైతులను మభ్యపెట్టారన్నారు. తాము కేంద్రంపై ఒత్తిడి చేయడం వల్లే కార్యాలయం ఏర్పాటైందని స్పష్టం చేశారు. పసుపునకు మద్దతు ధర ఎవరు ఏం చేయకున్నా ప్రతి మూడో సంవత్సరం పెరుగుతుందన్నారు. కానీ, అది తన ఘనత అని ఎంపీ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు స్పైసిస్ పార్కు కోసం వేల్పూర్ వద్ద 42 ఎకరాలు కేటాయించామని, రాష్ట్ర ప్రభుత్వం అక్కడికి పరిశ్రమలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.జక్రాన్‌పల్లికి ఎయిర్‌పోర్టు తీసుకురావాలిజక్రాన్‌పల్లి విమానాశ్రయానికి కేసీఆర్ ప్రభుత్వం 800 ఎకరాలు సేకరించిందని, ఎంపీ అర్వింద్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం కృషి చేయాలని కవిత డిమాండ్ చేశారు. పసుపు బోర్డు తొలి ఛైర్మన్‌గా ఎన్నికైన పల్లె గంగారెడ్డికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పసుపు రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, మేయర్ నీతు కిరణ్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జడ్పీ మాజీ ఛైర్మన్ విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# బౌద్ధంలోని శాంతి మార్గాలు ప్రపంచానికి అవసరం...

**-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

నంగునూరు/ సిద్దిపేట, జనవరి 19 (తెలంగాణ పత్రిక):దేశానికే కాదు ప్రపంచానికే బౌద్ధం అవసరం ఎంతో ఉందని, బౌద్ధంలోనే శాంతి మార్గాలు ఉన్నాయని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు.సిద్దిపేటలో బుద్ధ విహార్ మైత్రి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. న్యాయవాది ఉప్పర మల్లేశం ఇంటి పైభాగంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న బుద్ధ విహారను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ భిక్షు మోక్షానంద్ బౌద్ధ ప్రవచనం చెప్పారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ బుద్ధ విహార్ ను ప్రారంభిచడం గొప్ప కార్యక్రమమని, దీన్ని అందరూ పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సిద్దిపేటలో బుద్ధ విహార్ అవసరం ఉంది అని చెప్పారు. ఇందుకు తన వంతు కృషిగా విహారాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ మైత్రి సంఘం రాష్ట్ర కార్యదర్శి ,న్యాయవాది ఉప్పర మల్లేశం, బుద్ధ విహార్ మైత్రి సంఘం జిల్లా అధ్యక్షులు ఎనగందుల శంకర్, జిల్లా కార్యదర్శి ముత్యాల నరసింహులు. ఉపాధ్యక్షులు వాగమరే సునీత, శ్రీనివాస్ గౌడ్, అనిల్ రెడ్డి, భీమ్ రావు, మొగులజీ, మన్నే సాయిబాబా,జిల్లాలోని బౌద్ధ కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.





# పట్టణంలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్



జనవరి 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణ 33,34,45 వార్డులలో టియుఎఫ్ఐడిసి నిధులు 70 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి,34 వ వార్డులో శ్రీ ముత్యాల పోచమ్మ తల్లి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రజ్ఞ మున్నూరు కాపు యువజన సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు %రాజు%అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో రోడ్డు భద్రత వారోత్సవాలు ప్రారంభం





**- ఎస్ఐ ఎల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ ధరించి బైక్ను నడపాలి అని గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ అన్నారు మండలం లో పోలీస్ సిబ్బంది హెల్మెట్ ధారణపై అవగాహన ర్యాలీని ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి ప్రాణం ఎంతో విలువైందన్నారు తలకు రక్షణ కవచం హెల్మెట్ అని చెప్పారు ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు తల భాగం కు దెబ్బలు తగిలి మృతి చెందిన సంఘటన నిత్యము జరుగుతుంది అని తెలిపారు.ఈ ర్యాలీని పోలీస్ స్టేషన్ నుండి మొదలై గంభీరావుపేట ప్రధాన రహదారి మీదుగా కొనసాగించి అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా అందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి హెల్మెట్ ధరించాలి వాహన సంబంధించిన అన్ని కాగితాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని మైనర్ పిల్లలకు డ్రైవింగ్ ఇవ్వరాదు మద్యం తాగి వాహనాలు నడపవద్దని రోడ్డు భద్రతలు పాటించాలని ఇంటి నుండి బయటకు ఎలా వెళ్లారో అలాగే ఇంటికి క్షేమంగా చేరడం కోసమే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నట్లు ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా వీటిని పాటించాలని ఎస్సై ఎల్ శ్రీకాంత్ అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్ఐ శ్రీకాంత్ ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది తోపాటు యువకులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కొత్వాల్ గూడ మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగాఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ,"గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు,ఉత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఇవి సమాజానికి ఆధ్యాత్మిక సామాజిక ఐక్యతను,అందిస్తాయన్నారు . గ్రామాల్లోని దేవాలయాలు ఐక్యత, ప్రజల సంస్కృతి పరిరక్షణకు ముఖ్య కేంద్రాలుగా నిలుస్తున్నాయని గుర్తుచేశారు.కార్యక్రమం అనంతరం మల్లన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ను పూలమాలతో,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మల్లికార్జునస్వామి దర్శనాన్ని చేసుకుని ఆధ్యాత్మిక ఆనందం పొందారు.

# ప్రభుత్వ స్థలాల్లో ఉన్న ఆక్రమణలు తొలగించుకుంటే ఆందోళన చేపడతాం



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 19. కోటగిరి మండల కేంద్రంలో ఏఎస్ ఫంక్షన్ హాల్ లో కెనాల్ భౌండ్రి, ప్రభుత్వ స్థలాలు రక్షణకై రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ ప్రజా సంఘాల దళిత సంఘాల ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై. ఒమయ్య మాట్లాడుతూ.... కెనాల్ బోచింద్రి ఆక్రమించడం వలన రైతులు పంట పొలాలకు సాగునీరు తీసుకురావడానికి కెనాల్ పై నడవలేక ఇబ్బందులకు గురవుతారన్నారు. భవిష్యత్ తరాలకు రైతాంగానికి నష్టం జరుగుతుందన్నారు.ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టిన అక్రమ దారులకు నోటీసులు ఇచ్చి నిర్మాణాలను తొలగించి కెనాల్ బౌండ్రీలు ప్రభుత్వ స్థలాలు కాపాడాలన్నారు. ఈ సమావేశం పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోటగిరి గ్రామ అభివృద్ధికై అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రైతులు ప్రజా సంఘాలు పార్టీల నాయకులు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో అక్రమ దారులను తొలగించి ఇరిగేషన్ అధికారులు కెనాల్ అద్దు బందులు రాళ్లను పాతాలని నిర్ణయించడం జరిగింది. రేపు తాహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానాలను చేశారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆనంద్ బిఆర్ఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు నవీన్ బిజెపి నాయకులు డాన్ రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు పోచిరాం శీను అంబేద్కర్ సంఘం నాయకులు బ్యాగరి రాములు పాల గంగారాం మిర్జాపూర్ సాయన్న కోటగిరి రైతులు హౌగిరి రావు దేశ్ ముఖ్, పోశెట్టి లింగారాం కాయ్యపల్లి సాయిలు ఆకుల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు

# దుబాయ్ లో వి. వి. రావుపేట్ గల్ఫ్ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ



మల్లాపూర్:జనవరి 19 2025 (తెలంగాణ పత్రిక)దుబాయ్ లో ఆదివారం రోజున గల్ఫ్ వి. వి. రావుపేట్ సంఘ%శీ% క్యాలెండర్ ను.ఘనంగా ఆవిష్కరణ చేయడం జరిగింది దీనికి వివిధ సంఘాల అధ్యక్షులు. హాజరై సంఘ%శీ% సభ్యులకు అభినందనలు తెలిపారు.. అలాగే జగిత్యాల జిల్లా కార్మికుల మేము అని విధాలుగా మేము సాయం చేయడానికి ముందు ఉంటాం. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. జి డబ్ల్యు పి సి అధ్యక్షులు నర్సింహా అన్న. బీజేపీ ఎన్నారై సెల్ అధ్యక్షులు. వంశీ గౌడ్. సామాజిక సేవకులు.కాటుకం రవి. ఎల్ పి ఎఫ్ తెలంగాణా అరె శరత్ గౌడ్. వి. వి. రావుపేట్ అధ్యక్షులు పెనుకుల అశోక్. రోడ్డ శేఖర్. రఘుపతి. లక్షరెడ్డి. పోతు. రఘు. సురేందర్. పెనుకులమల్లేష్. మహేష్. రహేమ్. శంకర్.తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు...

**- ఇది నిరంతర ప్రక్రియ.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) జనవరి19 తెలంగాణ పత్రిక:అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత...

**... రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించిన శంషాబాద్ పోలీసులు**



రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 19, తెలంగాణ పత్రిక..శంషాబాద్ అంతర్జాతీయ రహదారిపై రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఏఎస్ఐ టీ. ఊర్మిళ,ఏఎస్ఐ ఎమ్. రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలను వివరించారు.లైసెన్స్ లేకుండా వాహనాలు,నడపకూడదని ,వాహనాలు నడపడానికి అర్హతలు కలిగిన వారు మాత్రమే నడపాలని సూచించారు.టు-వీలర్ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు గాయాలు తగిలిన ప్రాణాపాయాన్ని నివారించవచ్చుఅని తెలిపారు.మైనర్లు వాహనాలు నడపడం నిషేధం మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వకూడదు. ఇది ప్రమాదాలకు దారితీస్తుందన్నారు .మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ,మద్యం సేవించి వాహనం నడపడం విషయంలో అనర్హతకు దారితీస్తుందని ఇది తీవ్ర ప్రమాదాలకు కారణమవుతుందన్నారు .రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికేట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు ఉండాలని సూచించారు .ప్రతి వ్యక్తి రోడ్డు భద్రతా నియమాలను పాటించి, సురక్షితంగా ప్రయాణించి తమ ప్రయాణం కుటుంబం భద్రతకు బాధ్యతగా భావించాలని పోలీసు అధికారులు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎస్ఐ టీ. ఊర్మిళ, ఏఎస్ఐ ఎమ్. రాజు,వారి బృందం పాల్గొన్నారు."సురక్షిత ప్రయాణం అందరి బాధ్యత" అనే నినాదంతో ప్రజలను చైతన్యవంతులను చేశారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగింది.నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, దీనివల్ల ప్రతీ ఒక్కరూ తమ జీవితాలను రక్షించుకోవచ్చని స్పష్టం చేశారు.

# మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన నవీన్...



ఏటూరునాగారం జనవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మంత్రి సీతక్క కృషితో ములుగు బస్ స్టాండ్ నిర్మాణానికి, ఏటూరు నాగారం బస్ డిపో కు మంగపేట బస్ స్టాండ్ నిర్మాణానికి ఆమోదం తెలిపిన ఆర్టీసీ బోర్డు ఆమోదం.ములుగు నియోజకవర్గానికి నిధుల వరద మంత్రి సీతక్క కృషితో కొలిక్కి వస్తున్న పెండింగ్ సమస్యలుమంత్రి సీతక్క చొరవతో నెరవేరుతున్న నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలుఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులకు మోక్షం ఏటూరునాగరంలో బస్సు డిపో నిర్మాణానికి రూ. 6.28 కోట్లుములుగు బస్సు స్టాండ్ నిర్మాణానికి రూ. 5.11 కోట్లు మంగపేట బస్సు స్టాండ్ నిర్మాణానికి రూ. 51 లక్షలుమంత్రి సీతక్క ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన ఆర్టీసీ బోర్డుఈ సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శాఖ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్కకి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పేడాకుల అశోక్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత రవిచందర్ త్వరలో నిధుల విడుదల, నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని ఆయన అన్నారు.

# భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపంతో ఆత్మహత్య..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. హమాల్ వాడికి చెందిన నాగం సాయికుమార్ మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడవ పడేవాడు. శనివారం ఉదయం భార్యతో గొడవ పడటంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగాడని పోలీసులు తెలిపారు. స్థానికులు ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మరణించాడని పేర్కొన్నారు.

# లండన్ లోని థామస్ నది టవర్ బ్రిడ్జిపై తెలుగు వాళ్ళ అద్భుత ప్రదర్శన..



జగిత్యాల (తెలంగాణ పత్రిక)జనవరి 19 లండన్ తామస్ రివర్ గుండా సముద్రంలో షిప్ ల రాక పోకలకై రెండుగా విడిపోయే లండన్ టవర్ బ్రిడ్జి పై తెలుగోళ్ల కనుల విందైనా ప్రదర్శన చేపట్టారు. తెలంగాణ ముద్దు బిడ్డలైన జగిత్యాల వాసులు అందె వంశీకృష్ణ, సింధు లు లండన్ లోని తెలుగువారి వినోదాలకై ఈస్ట్ లండన్ ఎంటర్టైన్మెంట్ అనే సంస్థ ను స్థాపించి తెలుగు వారి సంస్కృతిక వారసత్వ పండుగలతోపాటు అనేక ఈవెంట్లను నిర్వహిస్తూ తెలుగువారు ఎక్కడైనా తక్కువేమి కాదని ప్రపంచానికి చాటుతూ తెలుగోళ్ళ సమైక్యతను నిలుపుతూ వస్తున్నారు. ఇలా లండన్ లో ఉన్న 650 మంది తెలుగువారిలో సంక్రాంతి సంబరాల్లో ఆనందాన్ని పెంచాలని తలిచారు. కేవలం పెద్ద పెద్ద షిప్ లు వెళ్లే సమయాల్లో ఎత్తే లండన్ టవర్ బ్రిడ్జ్ ను ఎత్తేందుకు అక్కడి ప్రభుత్వం తో అనుమతి పొంది రెండు సార్లు బ్రిడ్జి ని ఎత్తారు. బోట్లలో వెళ్లిన 650 మంది తెలుగువారు క్రింద నుంచి ఆ దృశ్యాన్ని చూసి తరించిపోయారని నిర్వాహకులు పేర్కొన్నారు. కేవలం నౌకల రాకపోకల సమయాల్లోనే ఎత్తే ఈ బ్రిడ్జి ని వినోదాన్ని పంచిన ఈస్ట్ లండన్ ఎంటర్టైన్మెంట్ అనే సంస్థ నిర్వాహకులు వంశీ, సింధులు తెలుగువారికి గర్వకారణమని పలువురు కొనియాడుతున్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు...

**- వార్డ్ ఇన్చార్జి ఎంబెరి సత్యనారాయణ.**

కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 19.అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని 30వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జీ ఎంబెరి సత్యనారాయణ అన్నారు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు , జువ్వాడి కృష్ణారావు ఆదేశాల మేరకు చెప్పట్టినా నూతన రేషన్ కార్డుల సర్వే శుక్రవారం చేపట్టారు ఎంబెరి సత్యనారాయణ పాల్గొనడం జరిగింది నర్సింగరావు సహకారంతో అర్హులందరికీ ఖచ్చితంగా రేషన్ కార్డులు మంజూరు చెపిస్తాన్నారు, మా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుంది, వార్డ్ ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేశారు.

# ఆదివాసి చట్టాలను ప్రతిష్టంగా అమలు చేయాలి



వెంకటాపురం( తెలంగాణ పత్రిక )జనవరి. 19 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 20వ తారీఖున జరిగే ర్యాలీ, మహాధర్నను విజయవంతం చేయాలని కరపత్రాలను ఆదివాసి గ్రామాలలో విడుదల చేయడం జరిగినది. ఈ క్రమంలో భాగంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణబాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల కోసం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక ఐటిడిఏ ఉన్న అందని అభివృద్ధి ఫలాలు కనీసం త్రాగునీటికి కూడా నోచుకోలేని ఆదివాసి గ్రామాలు ఉన్నాయన్నారు. ఏజెన్సీ అడవి బిడ్డలే కానీ హక్కులు మాత్రం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి హక్కులు చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఆదివాసుల జీవోలను అమలు చేయాల్సిన అధికారులు ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనేతరులకు హక్కులు కల్పించడానికి కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. అందుకే మనం ఐటీడీఏల ముందు మన ఆదివాసి హక్కులు, మన చట్టాలు ,మన ఉద్యోగం ,మన ఉపాధి, మనభూమి, మన రిజర్వేషన్ ,మన మనుగడను పరిరక్షించుటకై ఉద్యమిద్దం ఆదివాసి సమాజ భవిష్యత్తు కై ఉద్యమిద్దాం !మన హక్కులు, మన చట్టాల్ని రక్షించుకుందాం రండి! కదలి రండి! అని ఆదివాసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు రాంబాబు, తుర్స నరసింహారావు, రామకృష్ణ, సంధ్య, పావని, నళిని, శంకర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి సన్నిధిలో నూతన వాసవి క్లబ్ కమిటీ ఎన్నిక



హుజురాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక)అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ ఇల్లంతకుంట సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ అయిత రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరుపేదలకు సేవలు అందించడంలో వాసవి క్లబ్ ఎప్పుడు ముందు ఉంటుందని ఆమె అన్నారు. ఇల్లంతకుంట మండలం వాసవి క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. వాసవి క్లబ్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా వంగల ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీనివాస్ కోశాధికారిగా కండెం వేణు చేత జిల్లా గవర్నర్ ఇల్లందుల కిషోర్ ప్రమాణ స్వీకారోత్సవం చేయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెర్సీ నగునూరి శైలజ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ ఉందా కేదారి మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండల వాసవి క్లబ్ నూతన కమిటీకి వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మాపై నమ్మకంతో మాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని భవిష్యత్తులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందిస్తూ ముందుకు కొనసాగుతామని తెలిపారు. అదేవిధంగా మరికొంతమందిని సభ్యులుగా చేర్చుకుంటామని వాసవి క్లబ్ తో పాటు వాసవి వనితా క్లబ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే మరో వాసవి క్లబ్ ఏర్పాటు చేసి మండలంలో విస్తృత సేవలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ మనిషికి శతకోటి వందనాలు అనంత కోటి పాదాభివందనాలు..



మల్లాపూర్ జనవరి 19 2025 (తెలంగాణ పత్రిక) కన్నతల్లిని ఉన్న ఊరు యొక్క రుణం ఎప్పటికీ తీర్చలేమంటారు అందుకే నేమో తనకు తోచినంత తన కన్న ఊరికి సేవ చేసుకుంటున్నాడు మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ గండ్ర. విధ్యాధర్ రావు తన స్వంతగ్రామం సాతారం గ్రామాన్ని సందర్శించి ,జిల్లాపరిషత్ పాఠశాలలో విద్యార్థులకు, వి.యస్. జి అసిస్ట్ ఫౌండేషన్ ద్వారా సుమారు రెండు లక్షల రూపాయలతో టాయిలెట్స్ నిర్మించి అందించారు ,ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల వ్యక్తిగత క్యాలెండర్లను ఆవిష్కరించి అందించారు పదవ తరగతిలో లో మెరిట్ సాధించినా విద్యార్థులకు పదివేయిల రూపాయలు నగదు బహుమతి అందించి, గ్రామస్తులతో అభివృద్ధి కార్యక్రమాలపై చరిచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామాభివృద్ధి కమిటీ పాలకవర్గం సభ్యులు , గ్రామ ప్రజా ప్రతినిధులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సైదాబాద్ రైల్వే గేట్ నాలుగు రోజులు మూసివేత..



హుజురాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట నుండి బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ ల మధ్య లెవెల్ క్రాసింగ్ గేట్ నంబర్: 23ఈ, లో అత్యవసర మరమ్మతుల కారణంగా సైదాబాద్ నుండి శాయంపేట గ్రామాల మధ్య కలిపే రహదారిపై గేట్, తేదీ 20.01.2025 నుండి 24.01.2025 వరకు మూసి వేయబడుతుందని, ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే అధికారి, ఎస్ ఎస్ ఈ నార్త్ పి వే కాజీపేట వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# మండల స్థాయి మహిళా క్రీడా పోటీలు ప్రారంభం





**- చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు...!**

**- ఎంఈఓ లావూరి బాలు నాయక్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 19:మహిళలు చదువులతో పాటు క్రీడా పోటీల్లో రాణించి మండలానికి పేరు తీసుకురావాలని మిర్యాలగూడ ఎంఈఓ లావూరి బాలు నాయక్ అన్నారు.ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి మహిళా కబడ్డీ పోటీలు ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ చదువుతో పాటు జిల్లా,రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించాలని క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు. స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు సంపాదించవచ్చన్నారు. ఎంఈఓ విద్యార్థులతో కలిసి కబడ్డీ క్రీడను కాసేపు సరదాగా ఆడారు.క్రీడల్లో రాణించడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్నేహపూర్వక వాతావరణం క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.మొదటిరోజు క్రీడ పోటీలలో సంస్కృతం స్కూల్ పై గర్ల్స్ హై స్కూల్ విజయం, కార్నర్ స్టోన్ స్కూల్ పై జడ్పిహెచ్ఎస్ యాదగిరిపల్లి విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో గాంధీ పార్క్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురువ, పిఆర్టియు మండల అధ్యక్షులు మునగాల రాంరెడ్డి, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు కోటయ్య, కే.జయంతి రమేష్ నాయుడు,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ కిరణ్ కుమార్ పి.డీలు వెంకటరత్నం మనోహరి టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న..



( తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా స్టాపర్ జనవరి19)రజాకర్లపై తిరగబడి పేదల ఆకలి తీర్చిన యోధుడు ఆ మహనీయుడు.. ఆయన స్ఫూర్తితో ముందుకు కదులుదాం..నీలం మధు ముదిరాజ్..మీర్ పెట్ లో పార్టీలకతితంగా ఘనంగా పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ..నీలం కు ఘన స్వాగతం పలికిన నిర్వహకులు..బైక్ ర్యాలీలో పాల్గొన్న నీలం..నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు తెలంగాణ రాబిన్ హుడ్ పండగ సాయన్న అని నీలం మధు ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ లో ఏర్పాటు చేసిన పండగ సాయన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ గార్లతో కలిసి నీలం పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు.ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహనీయుడు బంధుక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి నిలిచి బహుజనులకు అండగా నిలిచాడని గుర్తు చేశారు.అలాంటి మహావీరుడు స్ఫూర్తితో మనమంతా ముందుకు కదలి పేదల పక్షాన నిలబడదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు రేఖ లక్ష్మణ్, పద్మ భాస్కర్, అందేలా శ్రీరాములు యాదవ్, షాద్నగర్ అందాబాబు, మిద్దెల సంతోష్,నిర్వాహకులు మీర్పేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూలకారం శివశంకర్, జిల్లెలుగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అల్లగోని కుమార్, గొర్కే జగన్, యేద్ల మల్లేష్, చింతల రాఘవేందర్, తుమ్మల రమేష్, బొమ్మ కంటి దయానంద్, నాయకులు, అధిక సంఖ్యలో హాజరైన ముదిరాజ్ సోదరులు తదితరులు..

# చెట్లను నాటిన చేతులకు పరి పరి దండాలో రామా....



మల్లాపూర్ జనవరి 19 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో శ్రీ కనక సోమేశ్వర మహా క్షేత్రం యొక్క సన్నిధిలో ఏకబిల్వ బహు బిల్వ ఉసిరిక సంపంగి మహా బిల్వ వృక్షాలు108 చెట్లను తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు శ్రీ సంగపెల్లి సుధాకర్ శర్మ గారి సహకారంతో స్థానిక పురోహితులు బాల్యపల్లి సుధాకర్ శర్మ తారా దేవి దంపతుల సంకల్పంతో వారి సోదరులు బాగేపల్లి ప్రభాకర్ శర్మ మహా పురోహితుల మంత్రోచ్ఛారణలతో ఈ చెట్లు శివ దీక్ష స్వాములు నాటించబడినవి. ఈ కార్యక్రమంలో ప్రధానంగా దేవస్థానం చైర్మన్ సంఘ గంగా రాజ్యం మరియు కమిటీ సభ్యులు మరియు శివరామ కిషన్ మొదట శివాదీక్ష స్వాముల తో ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగినది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



హుజురాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక) గత 37 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు అదే పాఠశాలలో కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాటి వింతలు విశేషాలు ఆడిన ఆటలు పాడిన పాటలు చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రామనాథ%శీ%, విఠల్ రావు, సత్తయ్య, బొందయ్య, బషీరోద్దీన్ గురువులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం లను ఆహ్వానించి కాలువాలతో ఘనంగా సత్కరించారు.పూర్వ విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 250 మంది విద్యార్థులకు ప్లేట్లు బహూకరించారు.ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'మెప'ఇనుగుర్తి మండల కమిటీ..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 19: మహబూబాబాద్ జిల్ల ఇనుగుర్తి మండల మెప కమిటీని పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద రాష్ట్ర,జిల్ల నాయకులు తోట రమేష్,చిల్లా నిరంజన్,జెట్టి యాకయ్య ల సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గుండ్రపల్లి శ్రీను,గౌరవాధ్యక్షులు లింగాల నర్సయ్య,ప్రధాన కార్యదర్శిలు గుండ్రపల్లి రవీందర్,గుండా సునీల్, ఉపాధ్యక్షులు మల్లం అజయ్,మల్లం రాజశేఖర్,కోశాధికారి లింగాల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుమాలి రమేష్,చెట్టబోయిన సాయి, మాలి హరీష్,సోషల్ మీడియ నూనె రాజశేఖర్ లను ఎంపిక చేశారు.ఈ మేరకు వారికి రాష్ట్ర,జిల్లా కమిటీ సభ్యుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.

# డెక్కన్ టోల్ ప్లాజా వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు..




తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 19) ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండలంలో గల కంకోల్ టోల్ ప్లాజా వారి ఆధ్వర్యంలో కంకొల్ పరిధిలోగల వోక్సేన్ యూనివర్సిటీలో పరిధిలో శనివారం రోజు రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులకు ప్రత్యేక సూచనలు అందించారు వాహనం నడిపే ముందు ఓవర్ స్పీడ్ తో నడపరాదు అని సూచించారు మరియు మద్యం సేవించి వాహనాల్ని నడపకూడదని సూచించారు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారి మరియు ప్లాజా మేనేజర్ విజేందర్ రెడ్డి మరియు రూట్ మేనేజర్ నాగరాజు మరియు రూట్ సిబ్బంది పాల్గొన్నారు

# తలసేమియా భాధితులకు రక్తదానం చేసిన శ్రీనివాస్ నామధేయులు..

### - రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్త దాతలకు ప్రశంస పత్రాలు పంపిణీ





(జగిత్యాల జనవరి 19 తెలంగాణ పత్రిక)జగిత్యాల జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జగిత్యాల జిల్లా శ్రీనివాస మిత్రుల మొదటి వార్షికోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్, శ్రీనివాస్ డిప్యూటీ జిల్లా మెడికల్ ఆఫీసర్ ఎల్లలా శ్రీనివాస్.రాచకొండ శ్రీనివాస్ ,జగిత్యాల వాట్సాప్ అడ్మిన్ రాజేశుని శ్రీనివాస్ ఏ ఎస్ ఐ జగిత్యాల, స్పెషల్ పోలీస్,జగిత్యాల జిల్లా శ్రీనివాసుల గ్రూప్ అడ్మిన్ పూట్కూరి శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు.ఈ వార్షికోత్సవానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి 300 మందికి పైగా శ్రీనివాసులు తరలివచ్చారు.అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభించి తలసేమియా భాధితులకు రక్తదానం చేసారు.రక్తదాన శిబిరంలో 40 మంది శ్రీనివాసులు పాల్గొని రక్తదానం చేసారు.రక్తదానం చేసిన వారందరికీ రెడ్ క్రాస్ సంస్థ వారి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో గాజుల శ్రీను,పాక శ్రీనివాస్, పాత శ్రీనివాస్,గుండి శ్రీనివాస్ ,పి.శ్రీనివాస్ జగిత్యాల జిల్లా లోని వివిధ మండలాలనుండి వచ్చిన తదితర శ్రీనివాస పేరు గల సభ్యులు 300 మంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి...




జనవరి 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా కేంద్రంలోనికరీంనగర్ రోడ్లో ఆర్టీసీ బస్సు ఢీకొని తూర్వాక తిరుపతమ్మ (40) అనే మహిళ మృతి.జగిత్యాల బుడిగజంగాల కాలనీకి చెందిన తిరుపతమ్మ రోడ్డు దాటుతుండగా ఢీకొట్టిన నిజామాబాద్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు.. దీంతో తీవ్ర గాయాలపాలైన తిరుపతమ్మనుస్థానికులు జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించిన వైద్యులు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒకరికి అవగాహన అవసరం...



తెలంగాణ పత్రిక సంగారెడ్డి జిల్లా స్టాపర్ 19 జనవరి- రాజు పుష్ప క్లబ్ హౌస్ లో సైబర్ నేరాల పై అవగాహన- ప్రజలకు అవగాహన కల్పించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు - తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజిపి శిఖా గోయెల్ ఆదేశాల మేరకు కార్యక్రమంసైబర్ నేరాల పై ప్రతి ఒకరికి అవగాహన అవసరమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు సూచించారు. ఆదివారం తెల్లాపూర్ పరిధిలోని రాజ్ పుష్ప క్లబ్ హౌస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీ లో డిజిటల్ అరెస్టు పై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిజిపి శిఖా గోయెల్ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీలు హరికృష్ణ, కె.వి ఎం ప్రసాద్, సూర్య ప్రకాష్, సంగారెడ్డి జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి వేణుగోపాల్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు డిజిటల్ అరెస్టుల పై అవగాహన కలిగి ఉండాలని, పోలీసులు ఎవరు డిజిటల్ రూపంలో అరెస్టులు చేయరని, డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్ వస్తే సైబర్ నేరగాళ్ల నుండి వచ్చిందని గుర్తుంచుకోవాలన్నారు. సోషల్ మీడియాను అదునుగా చేసుకుని సైబర్ నేరగాళ్లు యువత, సీనియర్ సిటిజన్, విద్యార్థులు అన్ని వర్గాల వారిని టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వ్యక్తిగత ఫోటోలను సోషల్ మీడియాలో పెట్టకూడదని, గుడ్డిగా అపరిచిత వ్యక్తులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను నమ్మకూడదని తెలిపారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరుగుతే వెంటనే 1930 కు ఫోన్ కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన గంట వ్యవధిలో (గోల్డెన్ అవర్) లో ఫిర్యాదు చేసినట్లయితే నగదు సీజ్ చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు అడిగిన ప్రశ్నలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణ, సభ్యులు మదన్మోహన్, వేణుగోపాల్ రెడ్డి, బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.వేణుగోపాల్ రెడ్డి, డిఎస్పి , సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సంగారెడ్డి జిల్లా...

# ఘనంగా పోచమ్మ బోనాలు...



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం గ్రామంలో ప్రజలందరూ పోచమ్మ తల్లి బోనాలు చేసి శివసత్తుల ఆటలతో బైండ్ల రాజుల విన్యాసాలతో వాడ వాడల కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లపాపలతో ఆయు ఆరోగ్యాలతో కలకాలం చల్లగా ఉండాలని దీవించాలని పోచమ్మ తల్లిని వేడుకుంటూ గ్రామంలో ప్రజలందరూ బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోన్నం పరశురాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుంది..

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19.ఇప్పుడు గ్రామాలలో, పట్టణాల్లో జరుగుతున్న రేషన్ కార్డు పరిశీలనలో ఎవరి పేరైనా, లేనట్లయితే వారు ఎటువంటి అనుమానం అవసరం లేదని, రేషన్ కార్డు లేనివారు తేది 21 నుండి 24 వరకు జరుగబోయే గ్రామ, వార్డు సభల్లో ఆధార్ కార్డు జీరాక్స్, ఫోటోలు ఇతర వివరములతో అందజేయవచ్చని, అంతేగాక మండల పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయంలో ప్రజాసేవ కేంద్రాలలో కూడా అందజేయవచ్చని తెలిపారు. రేషన్ కార్డులో వారి వారి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని పెట్టుకున్న దరఖాస్తులను , పెట్టుకోబోయే దరఖాస్తులను కూడా విచారించి తగుచర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందజేయడం అనేది నిరంతర ప్రక్రియ అని, ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా గ్రామాల్లో, వార్డుల్లో జరుగుతున్న సర్వేలో పేరు నమోదు లేని వారు కూడా ఈ నెల 21 నుండి 24 వరకు మీ మీ గ్రామాలు, వార్డుల్లో జరుగబోయే గ్రామ, వార్డు అందజేయవచ్చునీ, అంతేగాక ప్రజా పాలన సేవా కేంద్రాల్లో తమ దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు.

# మండలంలో రెవిన్యూ నక్షా ఆధారంగా సర్వే



నార్సింగి జనవరి 19 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా,కౌలు రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించనున్న నేపథ్యంలో అర్హుల కోసం నిర్వహిస్తున్న సర్వే ను తహసీల్దార్ షేక్ కరీం,మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి ఆదివారం సిబ్బంది తో కలిసి మండల కేంద్రం లో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి యాదగిరి సర్వే వివరాలను తెలియజేసారు.మండల వ్యాప్తంగా 15382 సర్వే సబ్ డివిజన్ లలో సర్వే నిర్వహించాల్సి ఉండగా ఆదివారం వరకు 13382 లో సర్వే పూర్తి చేశామని, సర్వే పూర్తి చేసిన 3442 ఎకరాలలో 85 ఎకరాలు సాగు యోగ్యం కానివి గా తేలిందని తెలిపారు. మండల కేంద్రం లో ఆదివారం 45 సర్వే సబ్ డివిజన్ లలో 20 ఎకరాలు సర్వే చేశామని, సోమవారం నాటికి మండల వ్యాప్తంగా మిగిలి ఉన్న 2 వేల సర్వే సబ్ డివిజన్ లో సర్వే వంద శాతం పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ,సర్వేయర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక జనవరి 19 మండలంలోనిగొల్లపల్లి గ్రామంలో హలో మాదిగ చలో సిరిసిల్లసిరిసిల్ల మందకృష్ణ మాదిగ 24 శుక్రవారం రోజున సిరిసిల్లలో భారీ బహిరంగ సభ లో భాగంగా ఈరోజు మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామంలో అంబేద్కర్ నగర్ కాలనీలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారీగా తరలివెల్లి చేయాలని సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ అంబేద్కర్ సంగం సభ్యులందరూ సభను తరలి వెళ్లి విజయవంతం చేయాలనిఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పీఏసీఎస్ చైర్మన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మండల నాయకులు

నార్సింగి జనవరి 19 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ఆదివారం రోజున దివంగత పీఏసీఎస్ చైర్మన్ గౌడ శంకర్ గౌడ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు శంకర్ గౌడ్ తో తమకున్న అనుబంధాన్ని నెమురు వేసుకున్నారు.మంచి నాయకుడని, అందరినీ కలుపుకుని పోయే లక్షణంతో పాటు తన పర భేషజాలు తెలియని నాయకుడని,ఆయన లేని లోటు స్పష్టంగా కనబడుతుందని, భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు.శంకర్ గౌడ్ కుటుంబానికి పార్టీలకు అతీతంగా తామందరి సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు,తాజా మాజీ ఉప సర్పంచ్ యోగి, తాజా మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి,ఓం ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టాలి

### - టిపిటీఎఫ్ సంగారెడ్డి జిల్లా పిలుపు



(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి 19)ఉపాధ్యాయులపై దాడులను ఖండిస్తూ, దాడి చేసిన వారిని చట్టపరంగా వెంటనే శిక్షించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలుపాలని టిపిటీఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ లు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములుపై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ దాడికి కారకులైన వారిని శిక్షించాలని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినప్పటికి కూడా ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేనందున రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలన్ని కలిసి, దాడికి నిరసనగా ఇవ్వాల పాఠశాలలలో ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని నిర్ణయించాయి. వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొనాలని జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ కోరారు.

# గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలి

### - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 19:మిర్యాలగూడ యువత చదువుతో పాటు క్రీడల్లో పట్టు సాధించి జాతీయస్థాయి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.మిర్యాలగూడ మండలంలోని గూడూరులో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన విజేతకు జట్లకు బహుమతుల అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. శారీరక దృఢత్వం... మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు క్రీడలను ప్రోత్సహిస్తామన్నారు అనంతరం నిర్వాహకులు మాట్లాడారు. జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ కు 45 జట్లు క్రీడల్లో పాల్గొన్నారు.ప్రథమ నగదు బహుమతి రూ. 20వేలను బొడ్డు సైదులు స్పాన్సర్ చేయగా విజేతగా నిలిచిన కిష్టాపురం బీ జట్టు గెలుచుకుంది.అదేవిధంగా ఎల్లికంటి నర్మదా రవి దంపతులు రూ. 15 వేల బహుమతిని టోర్నీకి స్పాన్సర్ చేయ గూడూరు ఎస్-ఎస్ ఎంబి29 ను టీం గెలుచుకుంది. టోర్నీ తృతీయ బహుమతిని కట్టబోయిన రాము శివ రూ. 10,116 లను ఇవ్వగా ... బొత్తలపాలెం జట్టు గెలిచింది. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. టోర్నీ కిట్టు దాత ఆర్ పీఅమరయ్య తో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామలింగయ్య, బొడ్డు సాయి యాదవ్, పవన్, సంతోష్, నిఖిల్, కట్టబోయిన రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధించిన రూ.1.80 లక్షల గుట్కాల స్వాధీనం



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో భారీగా గుట్కా నిల్వలు పట్టుబడ్డాయి. పోలీసులు ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తుండగా బిచ్కుంద నుంచి మద్నూర్ వైపు వాహనంలో భారీగా గుట్కా తరలిస్తున్నట్లు గుర్తించారు. రూ.1.80 లక్షల విలువగల స్వాధీనం చేసుకునీ నిందితుడు శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసినట్లు మద్నూర్ ఎస్ఐ విజయ్ కొండ తెలిపారు

# ఆ రోజు నుంచే ప్రభుత్వ పథకాల జాతర: భట్టి విక్రమార్క..



ఖమ్మం: తెలంగాణ పత్రికజనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అలాగే అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టికి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.."తెలంగాణ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుంది. ఈనెల 26 నుంచి మొదలుకానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోకండి. గ్రామసభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటాం. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారు. ఎర్రుపాలెంలో 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. అలాగే చెరువులు, అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తాం.టూరిజం అభివృద్ధితో ఎర్రుపాలెం మండల ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తోంది. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టాం. త్వరలోనే ఇనీద్రంపేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్‌లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాంబనిగండ్లపాడులో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకువస్తాం. బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జూనియర్ కాలేజీ తీసుకువచ్చి మాజీ మంత్రివర్యులు శీలం సిద్ధారెడ్డి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారు. కట్టలేరుపై బ్రిడ్జి నిర్మిస్తాం. మధిర లింకు రోడ్డు ఎర్రుపాలెం నుంచి బనిగండ్లపాడుకు రోడ్డు విస్తరించి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. బనిగండ్లపాడులో నూతనంగా ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రుపాలెం 50 పడకల ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని" చెప్పారు..

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డ్..



## - రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
## - జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 19అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని,రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదివారం నాడు ఒక ప్రకటన లో తెలిపారు.రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేయడం జరుగుతుందని రాలేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.గ్రామ సభల్లో ,వార్డుల్లో,ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కోసం చేసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు.గతంలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు.ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తుసమర్పించకపోయినా నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ హనుమంత రావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 19అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.ఆదివారం రోజు పోచంపల్లి మండలం లోని దేశముఖ్ గ్రామం,చౌటుప్పల్ లోని డి నాగారం,చౌటుప్పల్ మున్సిపాలిటీ,నారాయణపూ ర్ మండలంలోని కొత్లాపురం గ్రామం లో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వివిధ పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను,సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా నిర్దేశిత గడువు లోగా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.సర్వే నెంబర్ లో రైతులకు సంబదించిన పట్టా భూములను,అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అందించిన సర్వే నెంబర్ లోని రైతులకు సంబంధించిన పట్టా భూములను అసైన్డ్ భూముల వివరాల నమోదు స్వయంగా చూసి పలు సూచనలు చేశారు.రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు.క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్ లో స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని,ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ప్రజా పాలల్లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుంది అన్నారు.గ్రామ సభలో వార్డు లో,ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని కూడ పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందన్నారు.పేదవాని సొంత ఇంటి కల నిజం చేయడం కోసం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.గ్రామ సభల ద్వారా ఈ నాలుగు పథకాల ప్రాథమిక అర్హుల ఎంపిక జరుగుతుందన్నారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకురే విధంగా పారదర్శకంగా ఈ సర్వే చేపట్టినట్టు తెలిపారు.అదే విధంగా ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి,జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, మండల ప్రత్యేక అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19. మాచారెడ్డి నుండి కామారెడ్డికి వెళుతున్న మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు కామారెడ్డి మండలం, ఉగ్రవాయి గ్రామ రహదారి పైన, గుర్తు తెలియని వాహనం బైకు ని ఢీకొని, ప్రమాదంలో గాయాలతో రోడ్డు పక్కన పడి ఉన్న వ్యక్తిని చూసి, తన కారు ఆపి దిగి గాయాలతో ఉన్న వ్యక్తి దగ్గరికి వెళ్లి, వెంటనే అంబులెన్స్ కి ఫోన్ చేసి రప్పించి, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంతేకాకుండా డాక్టర్‌కు ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు ఆపదలో చూపిన చొరవకు అక్కడున్న స్థానికులు అభినందనలు తెలిపారు. నర్సింగ్ రావు వెంట మాజీ వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, సాయికుమార్ గౌడ్ ఉన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల భారీ ప్రదర్శనను విజయవంతం చేయండి

## - సినీ గేయ రచయిత ప్రజా కవి మిట్టపల్లి సురేందర్

ధర్మసాగర్ జనవరి 19 (తెలంగాణ పత్రిక):ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో చేపట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల భారీ ప్రదర్శన మహాసభను విజయవంతం చేయాలని ప్రజా కవి రచయిత మిట్టపల్లి సురేందర్ మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్ కాసిపేట లింగయ్య కోరారు. ఎస్ సి వర్గీకరణ అమలు కోసం మందకృష్ణ మాదిగఫిబ్రవరి 7న చేపట్టిన లక్ష డబ్బులు వేల గొంతులు భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా జనవరి 20న హన్మకొండ లోని వెయ్యి స్తంబాల గుడి నుండి జరిగే సంఘీభావ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ముందస్తుగా ధర్మసాగర్ లో మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం డప్పు కళాకారుల ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజా కవి రచయిత మిట్టపల్లి సురేందర్ మాజీ ఎమ్మెల్యేలు కొండేటి శ్రీధర్ కాజీపేట లింగయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు చేయడం జరిగిందన్నారు .వర్గీకరణ చివరి దశకు చేరుకోవడం జరిగిందని న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కోసం ఈ రోజున మందకృష్ణ చేపట్టిన ఉద్యమానికి అన్ని కులాలు వివిధ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. వర్గీకరణ అమలు కోసం హైదరాబాదులో జరుగు లక్ష డప్పులు వేయి గొంతుల వారి బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటి నుండి హైదరాబాద్ తరలివచ్చి మన నినాదాన్ని వినిపించాలని కోరారు. సభ విజయవంతం చేయడంలో భాగంగా అన్ని వర్గాల సంఘీభావ రాలి (జనవరి 20న)హన్మకొండ లోని వెయ్యి స్తంబాల గుడి నుండి నక్కల గుట్ట వరకు ఉందన్నారు. దీనిని విజయవంతం చేయడానికి మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేయడం జరిగిందనీ ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య జర్నలిస్టులు కొట్టే శ్రీనివాస్ కొట్టే లెనిన్ సుధాకర్ బొడ్డు కరియప్ప పోలుమారి ప్రఫుల్ కుమార్ ,బొల్లెపాక రాజేష్ హనుమకొండ ప్రసాద్ ఇమ్మడి సునీల్ విజయ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పుట్ట బిక్షపతి గంగారపు శ్రీనివాస్ బొడ్డు శాంతి సాగర్ గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అమ్మ వేణు బీసీ సంఘాల నాయకులు బొడ్డు ప్రభుదాస్ టిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు బొడ్డు ప్రదీప్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ్డు వాసుదేవ్ ఎక్స్ జెడ్పిటిసి, కూనూరు రాజు మాజీసర్పంచ్ కొలిపాక రమేష్ మాజీ సర్పంచ్ రొండి రాజు మాజీ ఎం పి టి సి బొడ్డు ఇమ్మాన్ బి ఆర్ ఎస్ మండల నాయకులు, బొడ్డు ప్రతాప్ ట బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బొడ్డు ప్రభుదేవ్ బి ఆర్ ఎస్ మండల యూత్ నాయకులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల బాబు మాదిగ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 19 చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలంగాణ పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ జరిగిన విషయాలను సేకరించి ప్రజలకు అందించడంలో, సమాజంలో ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికల పాత్ర చాలా గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ పత్రిక ప్రజాధరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల రిపోర్టర్ భక్తు కుమార్, కరీంనగర్ జిల్లా స్టాఫర్ దూస సురేందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫర్ రమేష్ రెడ్డి, గంగాధర మండల రిపోర్టర్ రంజిత్, బోయినపల్లి రిపోర్టర్ మహేష్ పాల్గొన్నారు.

# మ్యాకల రాజనరసయ్య వైద్యం కొరకు 10,000 ఆర్థిక సాయం

## - పోతుగల్ మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు.

ముస్తాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాకల రాజనర్సయ్య గత కొన్ని నెలలుగా బ్రెయిన్‌లో ఇన్ఫెక్షన్‌తో బాధ పడుతుండగా ఇట్టి విషయాన్ని తెలుసుకొని హాస్పటల్లో వైద్యం కొరకు మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు తను మానవత దృక్పథంతో ఆదివారం రోజున కొప్పు ప్రభాకర్ కి 10000 ల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు గౌతమ్ రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు 5లక్షల వరకు వైద్య ఖర్చులు అయ్యాయని, ఇంకా కోలుకోవడానికి దాదాపు 8 నుంచి 10లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెబుతున్నారని, ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలోని ఐసియులో చికిత్స అందుకుంటున్నాడని తెలిపారు. బాధితునికి ఇద్దరు ఆడ పిల్లలున్నారని, వారి దయనీయ స్థితిని గమనించి దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని ప్రతి ఒక్కరు ఎంతో కొంత మానవత దృక్పథంతో సహాయం చేయదలచిన వారు ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9989773514 మ్యాకల రాజనర్సయ్య నెంబర్‌కు సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ మాజీ వార్డు సభ్యుడు, జంగ రాజు మాల మహానాడు మండల అధ్యక్షుడు జంగ భూమరాజు, జంగ బాలకిషన్ , దోసల నాగేష్ , దోసల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత...

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 19) జహీరాబాద్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గెస్ట్ హౌస్ లో 14 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు మాజీ యం పి టి సి లు మాజీ సర్పంచ్ లు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు



# తయారీ ధరకే...బంగారం లలిత జ్యువెలరీ మిర్యాలగూడ





## - లలిత జ్యువెలరీ షోరూం ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 19:40 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలిత జ్యువెలరీ షోరూమ్ ను మిర్యాలగూడ పట్టణంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంబించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తక్కువ ధరలు నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో మిర్యాలగూడలో కిషోర్ ను ప్రారంభించడం మరింత సంతోషమని ఎమ్మెల్యే అన్నారు. చైర్మన్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ కంటే తక్కువ ధరలో బంగారం అని నగలు మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలకు అందజేస్తుంది ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని డబ్బును ఆదా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు శంకర నాయక్ మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్లు జాని, కొమ్ము శీను, గుడిపాటి శ్రీనివాస్, మిర్యాలగూడ టూ టౌన్ సిఐ పి.నాగార్జున కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మహాసభలు జయప్రదానికై ఇంటింటికి ప్రచారం

## - పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

తెలంగాణ పత్రిక,నల్గొండ జనవరి 19:సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వాహస్తూ విరాళాల సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడే సిపిఎం పార్టీకి ప్రజలు ఆదరించాలని కోరారు పెద్ద ఎత్తున ప్రజలు సహకారం అందించారు. 25వ తేదీన జరిగే బహిరంగ సభకు ప్రజలు కదిలి రావాలని కోరారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందుతున్నాయని అన్నారు కేంద్ర ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు పేదలకు వణుగోరింది ఏమీ లేదని పెట్టుబడిదారులు కార్పోరేట్ శక్తులకు మాత్రమే లాభం చేకూర్చాలని తెలిపారు అడుగడుగునా జీఎస్టీ రూపాయి పతనం జీడీపీ లో వెనుకబతుతనం సాధించిన విజయలని ఇద్దేవాచేశారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండా అనురాధ సిపిఎం మండల కార్యదర్శి నాలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులుపోలె సత్యనారాయణ, బొల్లు రవీందర్ కుమార్, శాఖ కార్యదర్శి పందుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పులిచేరుకుంటా మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం

ముస్తాబాద్,జనవరి19 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండల కేంద్రంలో పులి చేరుకుంటా మైసమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవం వేద పండితుల నడుమ ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు జరిపి ప్రత్యేక పూలతో అందంగా అలంకరించారు.పులి చేరుకుంటా మైసమ్మ తల్లి అమ్మవారు ఎంతో మహిమ కలిగి ఉన్నదని భక్తుల కోరిన కోరికలు తీర్చే ఈ అమ్మవారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.పట్టణ ప్రజలు, మహిళలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పులిచేరుకుంటా ఆలయ చైర్మన్, వైస్ చైర్మన్,ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# వి.వి.రావుపేట వాలీబాల్ జట్టుకు జెర్సీలు అందజేత

మల్లాపూర్ జనవరి 19 తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలంలోని వి. వి. రావుపేట్ వాలీబాల్ జట్టుకు వేంపల్లి గ్రామానికి చెందిన వాలీబాల్ క్రీడాకారుడు గుగ్లావత్ వంశీ %వా/హా% శ్రీనివాస్ (శ్రీకాంత్ ) గారు 7200రూపాయల విలువ జెర్సీ లు(క్రీడా దుస్తులు ) ఇవ్వడం జరిగింది. క్రీడల మీద ఉన్న అభిమానంతో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు ముందు గ్రామాన్ని ఉన్నత స్థాయిలో నిలపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యువకులు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు..



# సమతా సైనిక్ ధళ్ జిల్లా అధ్యక్షునిగా కాయితి శంకర్

(జగిత్యాల జనవరి 19 తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం సమతా సైనిక దళ్ జగిత్యాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు లింగన్న అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సమతా సైనిక్ ధళ్ జగిత్యాల జిల్లాజిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులుగా కాయితి శంకర్ ప్రధాన కార్యదర్శిగా మెట్టు దాస్, ఉపాధ్యక్షులుగా కోరు శంకర్ చెట్పల్లి నరేందర్ ,మద్దెల ఆనంద్ సహాయ కార్యదర్శులుగా మ్యాదరి శ్రీహరి,పుప్పాల గంగారెడ్డి కోశాధికారిగా తక్కల్ల దేవయ్య కార్యవర్గ సభ్యులుగా జూపల్లి నరేందర్ భూపాల సంజీవ్ కారంగుల వసంతరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన కార్యవర్గం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గడపాలె ,సంజయ్ భోధీ, నారాయణ వాగ్మారాలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జగిత్యాల జిల్లాలో సమతా సైనిక్ ధళ్ ను గ్రామ గ్రామాన విస్తరిస్తామని తెలిపారు.



# నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం

కోరుట్ల తెలంగాణ పత్రిక, జనవరి 19. వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ సాయిరాం పుర కాలనీ కోరుట్ల సంఘముకు నూతనంగా ఎన్నికైనటువంటి కార్యవర్గం ఆదివారం తేదీ 19 జనవరి 2025 రోజున ప్రమాణ స్వీకారం చేయడమైనది. నూతన అధ్యక్షులుగా విశ్వనాథ శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు మద్దెనపల్లి భూమయ్య , ప్రధాన కార్యదర్శి , వన తడుపుల వెంకటరమణ , కోశాధికారి ఎదులాపురం లక్ష్మీనారాయణ , సహాయ కార్యదర్శి సంకోజు అశోక్ , కార్యవర్గ సభ్యులు. వన తడుపుల నాగరాజు , దొంతి శంకర్, చింతోజీ మురళీ, ఎదురుగట్ల కృష్ణాచారి, వెల్ది నరేష్, రాధరపు గంగాధర్, అందే సురేష్, సంకోజు రవి, వెలిశాల వీర స్వామి , మేడిచెల్మల శ్రీనివాస్.. లు నియమితులయ్యారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు టివి సత్యం , ప్రధాన కార్యదర్శి సంకోజు రమణ , అఖిల భారత విశ్వకర్మ పరిషత్ అధ్యక్షులు చింతల రాజేశ్వర్ , మెట్పల్లి అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య , కార్యవర్గం, కోరుట్ల పట్టణ విశ్వబ్రాహ్మణ మనమయ సంఘ అధ్యక్షులు పవన్ , 27వ వార్డు కౌన్సిలర్ గుండోజు శ్రీనివాస్ , సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో 'భరోసా' సెంటర్‌ను ప్రారంభించిన జూపల్లి..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19నగరంలోని పోలీస్‌లైన్‌లో భరోసా సెంటర్‌ను ఆదివారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం సెంటర్‌లోని ఉద్యోగినులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, డీజీపీ జితేందర్, ఐజీపీ చంద్ర శేఖర్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సీపీ సింధు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై కేసు నమోదు చేయాలి

మఠంపల్లి, జనవరి 19,(తెలంగాణ పత్రిక) ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారిపై మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పసుల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలను మఠంపల్లి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం వర్గీకరణ గురించి మాట్లాడితే రాళ్లతో కొట్టి చంపండి అని ప్రెస్ మీట్ నందు చేసిన వ్యాఖ్యలపై ఈరోజు మఠంపల్లి పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ చేయడం జరిగినది ఇతన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మఠంపల్లి ఎస్ఐ కి పిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరుగు ప్రభు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దైద రాయలు దేవపంగుప్రసాద్, కొత్తపల్లి కృపానందం,వరదాపురం గ్రామ అధ్యక్షుడు ఎం దేవయ్య, ఉపాధ్యక్షులు ఏ సైదయ్య, ఏ సైదులు, బి.మట్టయ్య, ఎం రామకృష్ణ, డి బిక్షం,ఏ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# మాత జంగుబాయి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే





కొడిమ్యాల జనవరి 19. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలో శ్రీ జంగుబాయి మాత ఉత్సవాలలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని, మాత ఆలయం కమిటీ సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం ఆలయా ప్రాంగణంలో మంచినీటి బోర్ వేపించి ఈరోజు మంచినీటి అవసరాల కోసం వేయించిన బోర్ ని ప్రారంభించిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం ఇంకా ఆలయ అవసరాల కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్లు మెన్నేని రాజానార్సింగరావు, బండ రవీందర్ రెడ్డి,నాయకులు ముత్యం శంకర్ భూషణ్ రెడ్డి,మార్క శ్రీనివాస్, అజయ్ రెడ్డి, కవ్వం మధు, లడ్డు, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణి చేసిన మాజీ సర్పంచ్ దండు ఇస్తారీ

రాజేంద్రనగర్ప్రతినిధి , జనవరి 19, తెలంగాణ పత్రిక..బడుగు బలహీన వర్గాలకు సీఎం సహాయనిధి చెక్కులు ఒక వరంలా మారాయని శంషాబాద్ మండల్ సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన బాధితుడు ఎలగానే కృష్ణ గౌడ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు దండు ఇస్తారి మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో బాధితుడికి 60 వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి అనారోగ్య రీత్యా ప్రమాదవశాత్తు ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక స్థితిగతులు సరిగా లేక పోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకోవడం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితునికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా నాయకులూ పాండు రంగ రెడ్డి , శివ గౌడ్ ,అశోక్ , సుధాకర్ , తేజ్ గౌడ్ తదిరులు పాల్గొన్నారు



# కేకే విద్య విహార్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు సౌకత్ అలీ ఖాన్ సంస్కరణ సభ







మందమర్రి టౌన్ జనవరి 19 (తెలంగాణ పత్రిక) మందమర్రి లోని కె. కె. విద్యా విహార్ విద్య సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయలు షౌకత్ అలీ ఖాన్ సంస్కరణ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే జి వివేక్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మంచిర్యాల జిల్లా ట్రస్మా ప్రైవేట్ పాఠశాల సంఘం అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. అజీజ్ మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. ఆయన స్మారకార్థం గ్రంథాలయ భవన నిర్మాణనికి జిల్లా ట్రస్మా తరుపున 50,000 వేల రూపాయలు మరియు మందమర్రి తవక్కల్ స్కూల్ తరఫున 25,000 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి లో అబకస్ వేదిక్ మాథ్ పరీక్ష పోటీలో అక్షర విద్యార్థులు ప్రతిభ




## - హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 19సంగారెడ్డి జిల్లా స్థాయిలో నిర్వహించిన అబకస్ మరియు వేదిక్ మాథ్ పరీక్ష పోటీలో అక్షర స్కూల్ వట్టిపల్లి విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ షేక్ అహ్మద్ తెలిపారు. బి. తారా దేవి అనికేత్ గౌడ్, స్ఫూర్తి హిమాన్ష్, జస్వంత్ రాష్ట్ర స్థాయి లో ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సంగారెడ్డి (కంది)లో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి జోగప్ప, ట్రస్మా రాష్ట్ర సలహాదారులు పూసల లింగగౌడ్, విశ్వం ఏడ్యూటెక్ సొల్యూషన్ - హైదరాబాద్ హెడ్ జీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి లో ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అబకస్ మరియు వేదిక్ మాథ్ టీచర్స్ సాగరిక, ఇ. సంగీత తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ విజవంతం చేయండి సీఐటీయూ పిలుపు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19. బాన్సువాడ పట్టణ కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఆశ వర్కర్ల సమస్యలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జే రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 21 నా 10 కిలోమీటర్ల పాదయాత్రతో కలెక్టర్ కార్యాలయం వరకు ఉంటుందనీ, కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో ఉన్న ఆశ వర్కర్ లందరూ ఈ కార్యక్రమానికి తరలి రావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలుల్తో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ బాన్సువాడ నాయకురాలు లావణ్య, రజిత, పద్మ, వరలక్ష్మి, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సమీక్షలో పాల్గొన్న మంత్రి జూపల్లి





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఉమ్మడి జిల్లా అధికారులతో ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, తదితులు పాల్గొన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలను అమలు చేయడానికి జిల్లా యంత్రాంగాల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు, ఆశిష్ సంగ్వాన్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమీక్షలో ఉమ్మడి జిల్లా అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మందమరి టౌన్ జనవరి 19 (తెలంగాణ పత్రిక )పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 2004-05 సంవత్సరంలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోట కలిసి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిర పడిన వారు ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని చిన్ననాటి గత స్మృతులను, మధురానుభూతులను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదివిన మాకు విద్యతో పాటుగా సంస్కారం కూడ నేర్పించిందని అన్నారు. మిత్రులందరిని కలవడంతో తిరిగి బాల్యంలోకి వెళ్లినట్లు అనిపిస్తుందని, ఆనాటి బడి జ్ఞాపకాలను గుర్తు చేసి మనస్సుకు హాయి నింపడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విభాగ్ కార్యదర్శి డి గోవింద రావు, అకాడమిక్ ఇన్చార్జి పూదరి సత్యనారాయణ, జిల్లా సహ కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, పాఠశాల కార్యదర్శి దాసరి రాములు, పాఠశాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష,



కోశాధికారి డి సారయ్య, పూర్వ ఆచార్యులు సారంగపాణి, వై సత్యనారాయణ, పద్మావతి, రామకోటేశ్వరి, శారద, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19 నిజామాబాద్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం దగ్గర పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూజనవరి 26న రైతు భరోసా తో పాటు కొత్త రేషన్ కార్డులను పేదలకు అందిస్తున్నాం వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అందేలా చూడాలని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల అమల్లో గ్రామ సభ నిర్ణయాలే కీలకం అని చెప్పారు. గ్రామసభలో వచ్చిన అభ్యంతరాలను 10 రోజుల్లో అధికారులు నివృత్తి చేస్తానన్నారుకొత్త రేషన్ కార్డులు ఇస్తున్న వేళ పాత రేషన్ కార్డులు తొలగిస్తారని వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ అనేవి నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు రైతుభరోసా నిధుల విడుదల, అదే రోజున రైతు కూలీలకు అకౌంట్‌లోకి ఎకరాకు రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం జమవ్యవసాయానికి యోగ్యమైన భూములకే, అది కూడా భూభారతిలో నమోదైన భూమికే రైతు భరోసా ఇస్తామని మార్గదర్శకాల్లో స్పష్టం చేసిందిఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అభివృద్ధికి తాగునీటి సమస్య తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది దాన్ని అమలు చేయడానికి ఈరోజు ఈ శంకు స్థాపన కార్యక్రమం చేపట్టాం1. పట్టణ తాగునీటి సమస్యను తీర్చడానికి అమృత పథకం 217 కోట్లతో నేటి సరఫరా కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది2.భూగర్భ మురుగునీటి నిర్వహణ గురించి 162 .81 కోట్ల రూపాయలతో పూర్తి చేయడానికి శంకుస్థాపన 3. స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణం కొరకు 2.47 కోట్ల రూపాయలతో నిర్మాణానికి శంకుస్థాపన దీనితో నిజామాబాద్ పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య మరియు తాగునీటి సమస్య పూర్తిగా తొలగిపోయి సుందరమైన పట్టణంగా నిజామాబాద్ మారిపోతుంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అధికారులు మరియు ఇంద్రమ్మ కమిటీల ద్వారా నిరుపేదలైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రయత్నం చేయాలన్నారు జనవరి 26 తర్వాత పేదలకు ఇంద్రమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు అందివ్వబోతున్నాముఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామన్నారు

# జిల్లలగూడ, మీర్ పేట్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చందనచెరువు ప్రాంగణంలో ముదిరాజ్ పులిబిడ్డ సాయన్న ముదిరాజ్ స్మారకార్థం విగ్రహ ప్రతిష్టాపన

## - ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంషాబాద్ మున్సిపాలిటీ టౌన్, ముదిరాజ్ అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో జిల్లలగూడ, మీర్ పేట్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మీర్ పేట్ మినీ ట్యాంక్ బండ్ వద్ద చందనచెరువు ప్రాంగణంలో తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రసిద్ధి చెందిన పులిబిడ్డ సాయన్న ముదిరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు ప్రత్యేకంగా హాజరయ్యారు. కార్యక్రమం సందర్భంగా, జిల్లలగూడ, మీర్ పేట్ ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రముఖ ముదిరాజ్ నాయకుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా ముదిరాజ్ సంఘం సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించడానికి వేదిక అయింది. సాయన్న ముదిరాజ్ యొక్క స్మృతిని నిలబెట్టడం,



ఆయన తెలంగాణ ప్రజల కోసం చేసిన సేవలు, వారి ఆత్మగౌరవం, ముదిరాజ్ సామాజిక గౌరవానికి ఇచ్చిన పునాది వంటి అంశాలను అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,



ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని, ఈ ఘన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అధ్యాపకుల సంఘం రాష్ట్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19.హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ బి.సి. అధ్యాపకుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ ఆధ్యాపకుల సంఘం ఆంగ్ల నూతన సంవత్సరం 2025. క్యాలెండర్ స్టిక్కర్ లను ఆవిష్కరించరు. ఈ సందర్భంగా తెలంగాణ బి.సి అధ్యాపకుల సంఘం (రి.నెం.471/2024) వ్యవస్థాపక అధ్యక్షులు కామని సుదర్శన్ నేత మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణం ఎంతో చరిత్రత్మకమైన ప్రాంతమని ఇక్కడ తెలంగాణ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ఉద్యమం విజయవంతమైందన్నారు. బీసీ ఉద్యమాన్ని విజయవంతం చేస్తామని అన్నారు.త్వరలో పూర్తి స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, డివిజన్, మండల స్థాయి కమిటీలలో మార్పు చేర్పులు చేసి, తెలంగాణ వ్యాప్తంగా బి.సిలను చైతన్యం చేయాలని, బి.సి.ల జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, మొ..వివిధ అన్ని రంగాల్లో బిసిలకు సమాన అవకాశాలు, అన్ని రంగాల్లో సమాన వాటా బిసిలకు దక్కాలని, బీసీ మేధావులుగా సామాజిక బాధ్యతగా అన్ని రంగాల్లోని బీసీ ఉద్యోగులు, లెక్చరర్స్ సామాజిక బాధ్యతతో ఉద్యమించాలని అప్పుడే బీసీలకు సామజిక న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విఠల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం బీసీలకు జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, మేమెంతో మాకంత వాటా పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు దక్కాలని, బీసీ అధ్యాపకుల సంఘం అంటే కేవలం ప్రభుత్వ అధ్యాపకులు మాత్రమే కాదని ప్రభుత్వ ప్రైవేటు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ మొదలైన పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు అన్ని రకాలలో బోధన వృత్తి లో ఉన్న బి.సి లెక్చరర్స్ అని, బీసీ మేధావులతో నిరంతరం మేధో మథనం చేసి భవిష్యత్తు కార్యాచరణను చేపడుతామని తెలిపారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని అందుకు రాజ్యాంగ సవరణ చేయాలని , బీసీల విద్య ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలని, కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుండి 60 శాతానికీ పెంచాలని అన్నారు. బీసీ అధ్యాపకుల సంఘం క్యాలెండర్ స్టిక్కర్ ను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో వివిధ స్థాయిలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో ఆవిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసరవేణి పరశురాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్



మండలోజు నరసింహస్వామి,గంద్యాడపు సంతోష్ కుమార్, బి. శేఖర్, సిహెచ్.శంకర్, టి. మచ్చేందర్,ఎం. ఈశ్వర్, కృష్ణ, రాష్ట్ర కార్యాలయ సిబ్బంది రాజేందర్, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, సోషల్ వెల్ఫేర్ గురుకుల మైనారిటీ వెల్ఫేర్ మొదలైన ప్రభుత్వ, ప్రైవేటు, కాంట్రాక్టు ఔట్సోర్సు, తదితర కళాశాలలో బోధించే అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిపిఎం నాలుగవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ...




ఎలిగేడు, జనవరి19, (తెలంగాణ పత్రిక)– ఎలిగేడు మండల కేంద్రంలో సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు రవీందర్ మాట్లాడుతూ. కష్టజీవుల పార్టీ, కమ్యూనిస్టుల పార్టీ అయినా సిపిఎం రాష్ట్ర 4వ మహాసభలు జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని మొదటి రోజు 25న జరుగు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు కష్టజీవులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర సిపిఎం పార్టీ మహాసభలు విజయవంత చేయాలని కోరారు. గత మూడు సంవత్సరాలలో ప్రజా సమస్యలపై సిపిఎం చేసిన పోరాటాలను సాధించిన విజయాలను భవిష్యత్తులో అభివృద్ధి కోసం చేయాల్సిన పోరాటాలకు ఈ సభ వేదిక అవుతుందని ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి మతోన్మాదం భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో నాయకులు తిర్తి శ్రీనివాస్, కవ్వంపల్లి దేవేందర్, సుబ్బు, లచ్చయ్య, కవ్వంపెల్లి రామస్వామి, సత్యనారాయణ, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె గంగారెడ్డిని సన్మానించిన కామారెడ్డి ఎమ్మెల్యే..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19 జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా నియమితులైన పల్లె గంగారెడ్డిని ఆదివారం ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇస్సాపల్లి శ్రీహరి, ఉమ్మెడ చిన్నయ్య, శెట్టిపల్లి చిన్నారెడ్డి, గాదే శ్రీనివాస్, దేవల్ల శ్రీనివాస్, శెట్టిపల్లి ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 19 .పోతంగల్ మండలంలోని సుంకిని నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను కోడిచర్ల మంజీర నది నుండి అనుమతులు లేకుండా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అదుపులో తీసుకొని తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారులకు అప్పజెప్పడం జరిగిందని కోటగిరి ఎస్సై సందీప్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలించిన ట్రాక్టర్ యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఏస్ఐ సందీప్ హెచ్చరించారు.

## మహాకుంభమేళాలో మంగి రాములు మహరాజ్ అల్పాహార సేవ..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో భక్తులకు నందిపేట్ కేదారీశ్వర ఆశ్రమ స్వామీజీ మంగిరాములు మహారాజ్ అల్పాహారం అందిస్తూ సేవ చేస్తున్నారు. నిత్యం నాలుగు వేల భక్తులకు సరిపడేంత అల్పాహారాన్ని వేకువజామునే తయారీ చేయించి భక్తులకు అందిస్తున్నారు. కుంభమేళాలో సుమారు 15 కి.మీ మేర ఆయన సేవలు అందుతున్నాయి.

## తొర్రూరు కి కొత్త సిఐ గా బాధ్యతలు స్వీకరించిన టి.గణేష్



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో కొత్త సీఐగా టీ. గణేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై వారి పనితీరును సమీక్షించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, న్యాయం అందించడంలో నిబద్ధతతో పని చేస్తానని ఆయన తెలిపారు. అదనంగా, సీఐ గణేష్ అన్ని రకాల చట్టపరమైన అంశాల్లో కఠినమైన చర్యలు తీసుకోవడంలో ఆసక్తి చూపుతూ, ప్రజలకు శాంతి భద్రతలను కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు కొత్త సీఐకు స్వాగతం పలుకుతూ, ఆయన కార్యచరణకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మార్పు ద్వారా తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో మరింత ప్రభావవంతమైన పోలీసింగ్ సేవలు అందుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

## రైతులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**- మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్**



గంగాధర, తెలంగాణ పత్రిక, జనవరి 19 మండలంలోని నారాయణ పూర్ పంపులను మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ బి ఆర్ ఎస్ నాయకులతో కలసి సందర్శించారు. సాగుకు నీళ్ల వస్తున్నాయా అని అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. నీళ్ల వస్తున్నాయి అని వాట్సప్ లో మీడియాలలో ప్రచారం జరుగుతున్నాయి నీళ్ల రాలేదు అని అక్కడి రైతులు ఎండుతున్న పొలాలు దగ్గరికి, నారాయనాపూర్ పంపులను చూడడానికి వెళ్ళితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కరువు తెచ్చుకొన్నామని, ఎండిన పొలాలు నీరు లేక అల్లాడి పోతున్న రైతులు వారి బాధను రవిశంకర్ కు వెళ్ళబుచ్చుకున్నారు. రైతుల పక్షాన నీళ్లు వచ్చే వరకు బి ఆర్ ఎస్ పార్టీ నిలబడుతుందని రవిశంకర్ తెలిపారు. మాజీ శాసనసభ్యులు పరిశీలన చేసి రైతులకు నీళ్లు వచ్చే వరకు అండగా ఉంటామని తెలిపారు. గంగాధర మండల నాయకులు మేచినేని నవీన్ రావు కంకణాల విజేందర్ రెడ్డి ఎండీ నజీర్ హుస్సేన్ కానుకయ్య ఆదిమల్లు దూలం శెంకర్ గౌడ్ దోమకొండ మల్లయ్య గడ్డం స్వామి పరుశురాం పొన్నం రాములు అజయ్ పాల్గొన్నారు.

## తూంకుంట మాజీ సర్పంచ్ రాజు ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 19) జహీరాబాద్ మండలం తూంకుంట గ్రామ మాజీ సర్పంచ్ రాజు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి ఆదివారం రోజున వారి స్వగృహానికీ వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు పరామర్శించిన వారిలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి సిడిసి చైర్మన్ ముబీన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు మాజీ కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ లు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ గెస్ట్ హౌస్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా.జితేందర్



**- ముఖ్య అతిథులుగా విచ్చేసిన చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్,అమమల్టీ జోన్-1 ఐజిపి**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19.క్యాసంపల్లి శివారులో గల పోలీస్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో ఆదివారం రాష్ట్ర డిజిపి నూతనంగా నిర్మించిన పోలీస్ గెస్ట్ హౌస్ ను ప్రారంభించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణతో పాటుగా ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పోలీస్ గెస్ట్ హౌస్ ఏర్పాటుకు తమ వంతుగా కృషి చేసిన పోలీస్ అధికారులు కామారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ రామన్, దేవునిపల్లి ఎస్ హెచ్ ఓ రాజు, సిబ్బందిని డిజిపి జ్ఞాపకతోని అభినందించరు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సింధు శర్మ ఐపిఎస్, కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ,అదనపు ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డిఎస్పిలు శ్రీనివాసులు , సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జారె



**- రోడ్డు ప్రమాద బాధితుడిని తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే జారె**

దమ్మపేట జనవరి 19 (తెలంగాణ పత్రిక)దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంవద్ద రహదారి మూలమలుపులో మోటార్ సైకిల్ అదుపుతప్పి కిందపడి గాయాలపాలైన మొద్దులగూడెం గ్రామానికి చెందిన తోకల శ్యామ్ ని అటుగా వెళ్తున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గమనించి తన వాహనంలో వారి వ్యక్తిగత గున్మెన్ ల సహాయంతో సమయానికి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేలా చూసారు

## నగరంలో భారీ చోరీ..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19 నగరంలోని ఐదో టౌన్ పరిధిలో శనివారం రాత్రి భారీ చోరీ జరిగింది. శాంతినగర్‌కు చెందిన షేక్ జునైద్ కుటుంబం ఇంటికి తాళం వేసి బంధువుల దగ్గరికి వెళ్లింది. దొంగలు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు. బీరువాలోని నాలుగు తులాల బంగారం, రూ.80వేల నగదు ఎత్తుకెళ్లారు. ఎస్సై గంగాధర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

## చలో కలెక్టరేట్ విజవంతం చేయండి సీఐటీయూ పిలుపు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19. బాన్సువాడ పట్టణ కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఆశ వర్కర్ల సమస్యలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జే రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 21 నా 10 కిలోమీటర్లు పాదయాత్రతో కలెక్టర్ కార్యాలయం వరకు ఉంటుందనీ, కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో ఉన్న ఆశ వర్కర్ లందరూ ఈ కార్యక్రమానికి తరలి రావాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలుల్తో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వనీ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆశ వర్కర్స్ బాన్సువాడ నాయకురాలు లావణ్య, రజిత, పద్మ, వరలక్ష్మి, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలుకై పోరాటం చేస్తాం...



**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంప శశాంక్**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 19.కామారెడ్డి జిల్లా క్యాసంపల్లి గ్రామంలో కామారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ముఖ్య కార్యకర్తల సమావేశంనికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంప శశాంక్ హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలుకై బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ గంప గోవర్ధన్ నాయకత్వంలో పోరాటం చేస్తామని, కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హెచ్చరించరు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం కోసం బిఆర్ఎస్ యువజన విభాగం అధికారులతో మాట్లాడి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగంని బలోపేతం కోసం కావాల్సిన చర్యల్ని ముమ్మరం చేసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ యువజన విభాగం కామారెడ్డి పట్టణ అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ నేత, బిఆర్ఎస్ యువజన విభాగం కామారెడ్డి, మాచారెడ్డి మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, లష్కర్ నాయక్ బి ఆర్ ఎస్ యువజన విభాగం మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి,పరశురామ్ గౌడ్,ప్రభాకర్ గౌడ్, సమీర్,100 మంది యువజన విభాగం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవపరిణామం అణువణువునా పరిణామమే...

## ఆలయ నిర్మాణానికి రూ. 1.49999 లక్షల భారీ విరాళం



**- రెడ్ మిక్స్ కాంక్రీట్ యాజమాన్యం బంటారం మహేష్ గౌడ్ దంపతులు**

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ధన కోట మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఆదివారం నాడు బంటారం జయమ్మ సతయ్య గౌడ్ కుమారులు, రెడ్ మిక్స్ కాంక్రీట్ %ు% ఎం. జి. డౌలపర్స్ యాజమాన్యం బంటారం దీపిక మహేష్ గౌడ్ మరియు ఐ కన్ డిజిటల్ మార్కెటింగ్ యాజమాన్యం బంటారం సాన్విక రాఘవేందర్ దంపతులు తమ వంతు సహాయంగా రూ. 1,49,999 (ఒక లక్ష నలబై తొమ్మిది వేల తొమ్మిది వందల తొమ్మిది) విలువైన కాంక్రీట్‌ను భారీ విరాళంగా అందజేశారు. ఇదిలా ఉండగా, ధన కోట మైసమ్మ అమ్మ వారి పండగ కార్యక్రమంలో వచ్చే భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.అనంతరం, రెడ్ మిక్స్ కాంక్రీట్ యాజమాన్యం బంటారం మహేష్ గౌడ్ మాట్లాడుతూ, "ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని" చెప్పారు. గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



**- ఆచార్య రామరాజు**




హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 19(తెలంగాణ పత్రిక)బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్ నిట్ వరంగల్, రాష్ట్రీయ ఆవిష్కార్ అభయాన్, స్కోప్ ప్రాజెక్టు నిట్ వరంగల్, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో "సైన్స్ కమ్యూనికేషన్ ఒక రోజు వర్క్ షాప్" నిట్ వరంగల్ విశ్వేశ్వరయ్య స్కిల్ డెవలప్మెంట్ భవనంలో ఆదివారం నిర్వహించబడినది. ఆచార్య ఆంజనేయులు సంధాన కర్తగా వ్యవహరించిన కార్యాశాలలో ప్రధాన వక్తగా హాజరైన ఆచార్య రామరాజు జీవ పరిణామ సిద్ధాంతం, సెన్స్ బయో మెటీరియల్స్ జనరేషన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించారు. డాక్టర్ రాములు జీవ పరిణామ సిద్ధాంతాన్ని రుజువులతో తెలియజేశారు. ఎన్విరాన్మెంటల్ సబ్ కమిటీ కన్వీనర్, కె బి ధర్మ ప్రకాష్ గో గ్రీన్ బ్రీతింగ్ టుమారో అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమంలో భాగంగా ఆచార్య రామరాజు, రిటైర్డ్ అటవీ అధికారి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తం లు వర్క్ షాప్ కు హాజరైన వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి, జిల్లా నాయకులు పరికిపండ్ల వేణు, సుమలత, వకుళాభరణం శ్రీనివాస్, వందన, సుమతి, డాక్టర్ ప్రభాకర్ చారి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నిర్మాణం సక్రమమేనా..!!?

- చెరువు కట్టపై అడ్డంగా నిర్మాణమా..!?
- రెవిన్యూ అధికారులను బద్నామ్ చేసే ప్రయత్నమా..!?
- తహసీల్దార్ చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు
- నిర్మాణం ప్రభుత్వ భూమిలో ఉందా..!? లేదా..!?



కుకునూరుపల్లి, జనవరి 19,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామ పరిధిలో గల గౌరమ్మ కుంటలో సుమారు రెండు ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉంటుంది. అందులో కొంతమంది వ్యవసాయం చేసుకుంటున్నారు. అంతా బాగానే ఉన్న చెరువు కట్టపై నిర్మాణం చేయడం చట్ట వ్యతిరేక చర్య అని కొంతమంది గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఒక వ్యక్తి తన విలాసం కోసం గెస్ట్ హౌస్ లాంటి నిర్మాణ%శీ% చేపట్టడం గమనార్హం. రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల చెరువు శికాలలో ఎవరు నిర్మాణం చేపట్టే ప్రయత్నం చేసినా సంబంధిత శాఖ అధికారులు తీవ్రంగా స్పందించి, నిర్మాణాలను తొలగించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కొన్ని రోజుల క్రితం కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలో ధర్మ చెరువు అన్యక్రాంతం పట్ల వచ్చిన ఫిర్యాదులు, వార్త కథనాలకు స్పందించిన జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జునరెడ్డికి సర్వే జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో కుకునూరుపల్లి మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో సర్వే జరిపి ప్రభుత్వ భూమి కాపాడుతూ, శిఖం భూములను కబ్జా చేయడం చట్ట రీత్యా నేరమని సూచించారు. ఇలాంటి చర్యలకు ఎవరు దిగిన ఉపేక్షించమని కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ఇప్పుడు అదే గ్రామంలో చెరువు కట్టపై అడ్డంగా విలాసవంతమైన నిర్మాణం మరొకరు చేపట్టడంతో అట్టి నిర్మాణం అక్రమమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నిర్మాణం పట్ల ఆ వ్యక్తిని రైతులు ప్రశ్నించగా తనకు ఎవరి అనుమతి అవసరం లేదని, తనకు ఏ చట్టం కూడా వర్తించదని, మీకు ఇష్టం ఉన్న చోట చెప్పుకోవచ్చని ప్రశ్నించిన రైతులపై దబాఇంపు చేసినట్లు అక్కడ రైతులు వాపోతున్నారు. మండల తహసీల్దార్ అక్రమాదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నా ఇలాంటి నిర్మాణమా..!? అని ప్రజలు షాక్ కు గురౌవుతున్నారు. వ్యక్తిగత అవసరాల కోసం గెస్ట్ హౌస్ ల నిర్మాణం పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఆ నిర్మాణం ప్రభుత్వ భూమిలో ఉందని, రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగితే గాని ఉందా లేదా..!? ప్రజలకు తెలుస్తుందని, ఈ విషయంపై రెవిన్యూ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ అధికారులు స్పందిస్తారా..! చూసి చూడనట్లు వ్యవహరిస్తారా..! ప్రజల పక్షాన నిలిచి నిజాన్ని నిగ్గు తేలుస్తారా..! నిజాయితీగా పనిచేస్తున్న కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జునరెడ్డికి ఇక్కడ గెస్ట్ హౌస్ కట్టిన వ్యక్తి పరీక్ష పెడుతున్నాడా..! లేక బొబ్బాయి పల్లి గ్రామ ప్రజలు పరీక్ష పెడుతున్నారా..! చూడాలి మరి..!

## చెత్త కనిపిస్తే చర్యలు తప్పవు...



**- పట్టణంలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 19 (తెలంగాణ పత్రిక): చెత్త కనిపిస్తే చర్యలు తీసుకుంటామని తప్పవని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ పారిశుద్ధ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని 38వ వార్డులో కౌన్సిలర్ బ్రహ్మంతో కలిసి ఆదివారం పర్యటించారు. వార్డు ప్రజలతో మాట్లాడుతూ మున్సిపల్ సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్నాయా .., ఉదయాన్నే మున్సిపల్ వారి చెత్త వాహనం మరియు ప్రతిరోజు మంచి నీరు సమయానికి సరఫరా అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంట్లో వెలువడే చెత్తను తడి, పొడి , హానికర చెత్తగా వేరు చేసి ఉదయాన్నే వచ్చే మున్సిపల్ వారి చెత్త వాహనానికి మాత్రమే అందించాలని...బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని సూచించారు. వార్డులోని పలు సమస్యలను కౌన్సిలర్ బ్రహ్మం కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వార్డులో సీసీ రోడ్డు వేయించాలని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మెదక్ రోడ్డు వైపున పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. నవోదయ మెస్ సమీపంలో రోడ్డు వద్ద చెత్త ఉండడం గమనించి వెంటనే చెత్త తొలగించాలని మరియు రోడ్డు పైన ఉన్నటువంటి ఇసుక తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ సతీష్ గారు ఉన్నారు.

# ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

- హెల్మెట్ ధరించడం వాహనదారులకు రక్షణ కవచం
- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి
- గజ్వేల్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 19, (తెలంగాణ పత్రిక):ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించాలని, వాహనదారులకు హెల్మెట్ ధరించడం రక్షణ కవచంగా ఉంటుందని, వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆదివారం గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో డిపో మేనేజర్ పవన్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి గజ్వేల్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు, యువకులకు, పట్టణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలను పార్కు చేయాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, ట్రాఫిక్ సిబ్బంది ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సర్వేలో ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరని కోరుతూ, సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కోటగిరి మైనార్టీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రిన్సిపాల్ డాక్టర్ ముబీన్.**

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 19. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాయ్స్-1 2025ౌ26 విద్యా సంవత్సరానికి మైనార్టీ విద్యార్థులు మైనార్టీయేతర విద్యార్థులకు నుండి ఆన్లైన్ ఆఫ్ లైన్ అడ్మిషన్లు ప్రారంభించబడ్డాయని...

# పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదు...

- సీఎం ప్రాతినిధ్యం వహించిన గజ్వేల్ లో సైతం అభివృద్ధి పనులను పూర్తి చేయలేక పోయారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదు
- కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 19, (తెలంగాణ పత్రిక):పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు, టిఆర్ఎస్ నేతలకు లేదని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని స్థానిక విలేకరులతో నక్క రాములు గౌడ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కనీసం గజ్వేల్ నియోజకవర్గంలో పెండింగ్ పనులు పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. రింగ్ రోడ్డు, మాతా శిశు సంక్షేమ ఆసుపత్రి, గజ్వేల్ పట్టణంలో నిర్మించిన ఎడ్యుకేషన్ హబ్బుతో పాటు నియోజకవర్గంలోని చాలా పనులను పూర్తి చేయలేక పోయారని, పెండింగ్ సమస్యలను మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పరిష్కరించలేకపోయారని అన్నారు. పది సంవత్సరాల మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు పరిపాలనలో గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించిన పాపాన పోలేదని, బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ చేయవలసిన పనులు ముందుకు వెళ్లే విధంగా చొరవ తీసుకొని సహకరించాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, తట్టుకోలేక బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, ఇప్పటికైనా చిల్లర మాటలు మాట్లాడడం, చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. ఇప్పటికైనా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి నేతలు ప్రజల తీర్పును శిరసా వహించి ప్రతిపక్షపాత్రను ప్రజలు మెచ్చే విధంగా పోషించాలని సలహా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అమాయకులు కారని, బిఆర్ఎస్ పాలనకు, కాంగ్రెస్ పాలనకు తేడాను గమనిస్తున్నారని వారు సరైన సమయంలో బిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుట్టగొడుగులు..



కాశ్మీర్‌లో పెరుగుతున్న గుచ్చి మష్రూమ్ ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటి. ఇది చాంటెరెల్స్, యూరోపియన్ వైట్ ట్రఫుల్ లేదా యార్సా గున్‌బు ..వీటికంటే ఈ పుట్టగొడుగుల ధర వేలల్లో ఉంటుంది. అయితే ప్రపంచంలోని ఐదు అత్యంత ఖరీదైన పుట్టగొడుగులలో ఒకటైన గుచ్చి భారతదేశంలోని దక్షిణ, ఉత్తర కాశ్మీర్‌లో మాత్రమే లభిస్తుంది. వీటి ప్రత్యేకత ఏంటంటే..వీటిని మానవులు ఫామ్ చేయలేరు. ఎందుకంటే అవి వాటికంతట అవే సహజసిద్ధంగా పెరుగుతుంటాయి. ఇంగ్లీషులో మోరెల్స్ అని, ఉర్దూలో గుచ్చి అని అంటారు. కొండలపై నివసించే వారు వీటిని కష్టపడి సేకరించి డబ్బు సంపాదించుకుంటున్నారు. దీన్ని ప్రకృతి యొక్క అమూల్యమైన నిధిగా అంటుంటారు. వీటిని సేకరించాలంటే ఎత్తైన కొండలు, పర్వతాలను ఎక్కాల్సి ఉంటుంది. కాగా గుచ్చి పుట్టగొడుగులు మార్చి,ఏప్రిల్ నెలల్లో ఎక్కువగా లభిస్తాయి. ఈ సమయంలో ఉరుములతో కూడిన వర్షం కురుస్తుంది. కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉన్న చాలా అందమైన గ్రామం అరిపాల్‌లో గుచ్చి ఎక్కువగా లభిస్తుంది. ఇక్కడ వీటిని ఎండబెట్టి మార్కెట్లోకి విక్రయిస్తుంటారు. నాణ్యమైన గుచ్చి కిలో రూ.40 వేల వరకు విక్రయిస్తున్నారని తెలిస్తే ఆశ్చర్యపోతారు.చైనీస్,అరబిక్, ఇటాలియన్ వంటి అనేక రకాల వంటకాల్లో వీటిని ఉపయోగిస్తున్నప్పటికీ, కాశ్మీరీ ఆహారంలో వీటిని ఎక్కువగా ఇష్టపడతారు. వాటిని పులావ్, కోర్మా లేదా స్టఫింగ్‌లో తయారుచేసే రుచి మరే ఇతర వంటకాల్లో చూడలేము. గుచ్చి కాశ్మీర్‌లోని ఇతర అద్భుతమైన రుచులతో కలిపితే, పులావ్ మరింత రుచికరంగా మారుతుంది. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇష్టమైన కూరగాయలలో ఒకటిగా చేర్చారు. ఒక ఇంటర్వ్యూలో, ప్రధాని మోదీ దాని రుచి గురించి కూడా చెప్పారు. ఇవి ప్రత్యేక సందర్భాలలో ప్రత్యేక అతిథుల కోసం మాత్రమే తయారు చేస్తారు. భారతదేశంలోనే కాకుండా ఇతర దేశాలలో కూడా గుచ్చి మష్రూమ్ బాగా డిమాండ్ ఉంది. కాశ్మీర్‌లో లభించే ఈ పుట్టగొడుగు నేడు ప్రపంచంలోని అనేక పెద్ద రెస్టారెంట్‌ల మెనూలో చేర్చడానికి కారణం ఇదే.

# రోగ నిరోధక శక్తిని పెంచే ఫుడ్స్..

రోగ నిరోధక శక్తి గురించి ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతుంది. ఇమ్యూనిటీ ఉన్నప్పుడే జలుబు, దగ్గు, ఫీవర్ తోపాటు అనేక రోగాలను శరీరం ఎదుర్కొంటుంది. లేదంటే మనిషి వ్యాధితో మంచానికే పరిమితం కావాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. అందుకే ఇమ్యూనిటీ ఇంపార్టెంట్ అని చెప్తారు నిపుణులు. రోగ నిరోధక శక్తి పెంచుకునేందుకు తీసుకోవాల్సి ఆహారం గురించి వివరిస్తున్నారు. విటమిన్ ఎ, సి, ఇ లతో కూడిన పాలకూర.. రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఫ్రీరాడికల్స్ తో పోరాడే యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంది. ఐరన్, మెగ్నీషియం మూలంగా ఉన్న ఈ ఆకు కూర.. సంపూర్ణ ఆరోగ్యానికి మద్దతిస్తుంది. బాదం విటమిన్ ఇ గొప్ప మూలం. కాగా ఆరోగ్యకరమైన ఫ్యాట్స్, ఫైబర్, ప్రోటీన్స్ కలిగి ఉంటుంది. శక్తి స్థాయిలను పెంచి ఆరోగ్య నిర్వహణకు హెల్ప్ అవుతుంది. పసుపులోని యాంటీ ఇన్ ఫ్లమెటరీ పదార్థం కర్కుమిన్ ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు కలిగిన పసుపు.. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. అల్లం యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమెటరీ లక్షణాలు కలిగి ఉంటుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. వికారం తగ్గిస్తుంది. హానికారకమైన వ్యాధికారక క్రిములతో పోరాడటం, వాపును తగ్గించడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ ఇమ్యునిటీ పవర్ పెంచేందుకు



ప్రసిద్ధి చెందింది. ఇది రోగ నిరోధక ప్రతిస్పందనను పెంచుతుంది. రక్తపోటు తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. పేగు ఆరోగ్యానికితోడ్పడుతుంది. ప్రోటీన్, కాల్షియం,విటమిన్ డి మూలంగా ఉన్న ఇది పూర్తి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. విటమిన్లు ఏ, సి, ఈ.. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్ల పవర్ హౌజ్ బ్రోకలీ. రోగ నిరోధక పనితీరును మెరుగుపరుస్తుంది. డిటాక్సిఫికేషన్ కు మద్దతు ఇస్తుంది. పోషకాలు అధికంగా కలిగి పూర్తి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే ఇవి తినాలి



మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాలలో కిడ్నీలు ఒకటి. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. రక్తం నుండి టాక్సిన్స్, అదనపు ద్రవాలను ఫిల్టర్ చేయడంలో మూత్రపిండాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ రోజుల్లో, చెడు ఆహారం, జీవనశైలి కారణంగా కిడ్నీ వ్యాధుల కేసులు పెరుగుతున్నాయి. చాలా మంది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి, కిడ్నీ ఇన్ఫెక్షన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయాన్నే ఎలాంటి ఆహారం తీసుకోవాలో చూద్దాం. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, సరైన జీవనశైలిని అనుసరించడం చాలా ముఖ్యం. దీనితో పాటు, ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలి. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ ఉదయం ఈ ఆహారాలను తీసుకోవడం చాలా ముఖ్యం.వీటిలో కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడే విటమిన్లు, మినరల్స్,యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. రోజూ ఉదయం పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిది. వీటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. యాపిల్స్, బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్ వంటి పండ్లను తీసుకోవడం వల్ల కిడ్నీలకు మేలు జరుగుతుంది. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇవి మూత్రపిండాలు దెబ్బతినకుండా కాపాడతాయి. కిడ్నీ ఆరోగ్యానికి ప్రతి రోజూ ఉదయాన్నే కూరగాయల జ్యూస్ తాగడం మంచిది. మీరు ప్రతిరోజూ ఉదయం దోసకాయ, పొట్లకాయ లేదా పాలకూర జ్యూస్ త్రాగవచ్చు. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉంటుంది. ఇది మూత్రపిండాలను నిర్విషీకరణ చేయడానికి సహాయపడుతుంది. కూరగాయల రసాలలో విటమిన్లు ఖనిజాలు కూడా ఉన్నాయి. ఇవి మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఫోలిక్ యాసిడ్, యాంటీఆక్సిడెంట్లు,విటమిన్ సి వంటి పోషకాలు ఆకు కూరలలో లభిస్తాయి. మీరు మీ ఆహారంలో పాలకూర, కాలే వంటి ఆకు కూరలను చేర్చుకోవాలి. మీరు ప్రతిరోజూ ఆకు కూరలు తింటే, కిడ్నీలు పాడవకుండా కాపాడుతుంది. ఆకు కూరలు తీసుకోవడం వల్ల కిడ్నీలు డిటాక్సిఫై అవుతాయి.

# షుగర్ కంట్రోల్ చేస్తున్న దాల్చిన చెక్క



యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీబయాటిక్ లక్షణాలు కలిగిన దాల్చిన చెక్క బరువు తగ్గించేందుకు ఉబకాయ చికిత్సలో ఉపయోగపడింది. అయితే తాజా అధ్యయనాలు షుగర్ కంట్రోల్ చేయడంలోకూడా కీలక పాత్ర పోషిస్తుందని తేల్చాయి. ఇంతకీ ఎలా వినియోగించబడుతుంది? ఎన్ని విధాలుగా సహాయపడుతుంది? తెలుసుకుందాం. మధుమేహం కోసం దాల్చినచెక్కను ఉపయోగించడం వల్ల కలిగే అతిపెద్దప్రయోజనాల్లో ఒకటి ఇన్సులిన్ సెన్సిటివిటీ స్థాయిలను పెంచుతుంది. ఇది మీ శరీరంలోని ఇన్సులిన్ మెరుగ్గా పనిచేసేలా కణాలకు చక్కెరను పొందడంలో మరింత సమర్థవంతంగా చేస్తుంది. మెటబాలిక్ సింద్రోమ్, ఇన్సులిన్ నిరోధకతకు దారితీసే పరిస్థితిని మేనేజ్ చేస్తుంది. మరణాలను తగ్గించడంలో సహాయప డుతుంది. ఫైటోథెరపీ రీసెర్చ్‌లో ప్రచురించబడిన అధ్యయనం రోగులపై దాల్చిన చెక్క ప్రభావాన్ని అంచనా వేసింది. 1.5గ్రా దాల్చినచెక్క రోజుకు రెండుసార్లు మూడు నెలల పాటు తీసుకుంటే..ఇన్సులిన్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుం దని తేల్చింది. భోజనం చేశాక రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దాల్చిన చెక్క దీనిని అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. తినే ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గిస్తుంది. ది అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన మరో అధ్యయనం ప్రకారం., కేవలం పాయసం తినడంతో పోలిస్తే బియ్యంతో చేసిన పరమాన్నంలో ఆరు గ్రాముల దాల్చినచెక్కను చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మధుమేహం కారణంగా గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదం ఉండొచ్చు. జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీలో ప్రచురించబడిన అధ్యయనం.. దాల్చిన చెక్క కొలెస్ట్రాల్ నిర్వహణలో సహాయపడుతుందని తెలిపింది. ఇది గుండె జబ్బులకు దారితీసే రక్తంలో ఉండే ట్రైగ్లిజరైడ్స్, మొత్తం కొలెస్ట్రాల్ సాంద్రతలను తగ్గిస్తుంది. రక్తపోటును తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం.. రోజుకు 2 గ్రాముల దాల్చిన చెక్క రెండు నెలల పాటు తీసుకుంటే సిస్టోలిక్ మరియు డయాస్టొలిక్ రక్తపోటును తగ్గిస్తుందని వివరించింది. దాల్చినచెక్క మధుమేహంతోపాటు అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అనేక శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల చికిత్సలో వినియోగించబడుతుంది. ఆర్థరైటిస్‌తో పాటు తలనొప్పి నివారణకు కూడా సహాయపడుతుంది.

# 42 ఏళ్ల అమ్మాయితో అభిషేక్ బచ్చన్ ప్రేమకలాపం..!





బాలీవుడ్ స్టార్ కపుల్ అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ పర్సనల్ లైఫ్ గురించి సోషల్ మీడియాలో అనేక వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా వీరిద్దరి విడాకుల గురించే చర్చ నడుస్తుంది. మరోవైపు నటి నిమ్రత్ కౌర్ తో అభిషేక్ డేటింగ్ అంటూ మరో చర్చ తెరపైకి వచ్చింది. అయితే ఇది కేవలం రూమర్స్ మాత్రమే. ఇప్పటివరకు దీనిపై అభిషేక్, ఐశ్వర్య స్పందించలేదు. నిమ్రత్ పేరు అభిషేక్‌తో కలిపి చర్చనీయాంశం కావడంతో ఆమె గురించి చాలా విషయాలు తెలుసుకోవాలని అభిమానులు గూగుల్లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఇంతకీ ఆమె ఎవరు.. ? బ్యాక్ గ్రౌండ్ ఏంటీ అనే విషయాలపై చర్చ నడుస్తోంది. ఇక నిమ్రత్ కూడా 42 ఏళ్ల వయసులో కూడా ఒంటరిగానే ఉంది. నిమ్రత్ కౌర్ తండ్రిని కశ్మీర్‌లో తిరుగుబాటుదారులు హతమార్చారు. ఈ సంఘటన తర్వాతనిమ్రత్ కుటుంబజీవితంపూర్తిగా మారిపో యింది.ఘటన అనంతరం నటి కుటుంబంతో సహా ఢిల్లీకి వచ్చింది. ఢిల్లీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన నిమ్రత్ మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ ప్రారంభించిన తర్వాత, నిమ్రత్‌కు చాలా ప్రకటనలలో నటించే అవకాశం వచ్చింది. నిమ్రత్ 2006లో విడుదలైన వన్ నైట్ విత్ దికింగ్ చిత్రంలో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. కానీ 2012లో విడుదలైన 'పెడ్లర్స్' సినిమా ఈ నటికి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఎన్నో సినిమాల్లో నటించిన ఈ భామకు 'లంచ్‌బాక్స్' సినిమాతో మరింత గుర్తింపువచ్చింది. ఆతర్వాత అభిషేక్ బచ్చన్‌తో కలిసి 'దసవి' సినిమాలో ముఖ్య పాత్ర పోషించింది. సినిమాలో అభిషేక్ భార్య పాత్రలో నిమ్రత్ నటించింది. అప్పటి నుంచే వీరిద్దరీ మధ్య రిలేషన్ మొదలైనట్టు టాక్.

# రెడ్ బికినీలో తేజస్వి..



టాలీవుడ్‌లో తనదైన స్టైల్‌తో ఓ ప్రత్యేకమైన క్రేజ్‌ను సంపాదించుకున్న తేజస్వి మదివాడ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు హాట్ టాపిక్ అవుతూనే ఉంది. ఇన్ స్టాల్ గ్రామ్ లో ఆమె సొగసులు.. ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్ ఫ్యాన్స్‌ను మరింత దగ్గర చేసాయి. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు నెట్టింట సెన్సేషన్ అవుతున్నాయి. తాజాగా తేజస్వి రెడ్ కలర్ బికినీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. అంటూ క్యాప్షన్ పెట్టిన ఆ ఫోటోలు నెటిజన్లను ఆకర్షిస్తున్నాయి. ఆ డీప్ రెడ్ టోన్ లుక్‌తో తేజస్వి స్టన్నింగ్‌గా కనిపిస్తోంది. కూల్ సన్‌గ్లాసెస్, క్లీన్ అండ్ క్లాసీ లుక్‌తో స్మార్ట్‌గా పోజులిస్తూ అందరినీ అట్రాక్ట్ చేసింది. ఈ ఫోటోల్లోని గ్లామర్ దెబ్బకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ప్రైవేట్ పూల్ సైడ్‌లో ఈ ఫోటో షూట్ చేసినట్టుగా కనిపిస్తోంది. అంతకు ముందు కూడా తన ఫిట్‌నెస్, స్టైలిష్ డ్రెస్సింగ్ సెన్స్‌తో తేజస్వి తరచూ సోషల్ మీడియా ఫాలోవర్లను అలరిస్తుంది. గ్లామర్ ఫోటో షూట్స్ తో తన అందాన్ని హైలైట్ చేస్తూ ఉండటం ఆమెకి కొత్తేమి కాదు. ఈసారి తేజస్వి చేసిన ఫోటో షూట్ గతంలో ఎన్నడూ లేనంత హాట్ టాపిక్ అయింది. ఫ్యాన్స్ కామెంట్స్ కూడా అదే రేంజ్ లో వచ్చాయి. కెరీర్‌లో సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న తేజస్వి.. ఇదే విధంగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదిస్తోంది. ప్రస్తుతం తేజస్వి కొన్ని చిన్న సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, ఆమె లుక్స్ మాత్రం పెద్ద హీరోయిన్స్‌కు ఏ మాత్రం తీసిపోవడం లేదు. ఇక అమ్మడు త్వరలోనే మంచి బ్రేక్ అందుకుంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ ఫోటోలు చూస్తుంటే, ఆమె గ్లామర్ రేంజ్ ఏ స్థాయిలో ఉందో చెప్పక్కర్లేదు. మరి ఈ గ్లామర్ లుక్స్ ద్వారా అమ్మడికి ఇంకా ఏమైనా అవకాశాలు పెరుగుతాయా లేదో చూడాలి.

# ప్రశాంత్ నీల్ లైనప్.. డౌట్స్ అక్కర్లే!

ఇండియా వ్యాప్తంగా ఎన్నో భాషలు ఉన్నా.. అందులో కొన్ని ఇండస్ట్రీల్లో మాత్రమే పాన్ ఇండియా రేంజ్‌లో పేరున్న దర్శకులు ఉన్నారు. మరీ ముఖ్యంగా సౌత్ ఇండియాలో ఇప్పటికే కొందరు డైరెక్టర్లు తమదైన మార్కును చూపించారు. అలాంటి వారిలో కన్నడ ఇండస్ట్రీకి చెందిన ప్రశాంత్ నీల్ ఒకడు. 'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో దేశ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపించిన అతడు.. వరుస ప్రాజెక్టులతో దూసుకెళ్తున్నాడు. 'కేజీఎఫ్'తో వరల్డ్ ఫేమస్ అయిన ప్రశాంత్ నీల్.. ఆ తర్వాత పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో 'సలార్: సీజ్‌ఫైర్' సినిమాను చేశాడు. ఇది మంచి రెస్పాన్స్‌ను అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ మీద భారీ ప్రభావాన్నే చూపించింది. దీని తర్వాత అతడు ఈ చిత్రం సీక్వెల్‌ను చేస్తున్నట్లు ప్రకటించాడు. అలాగే, జూనియర్ ఎన్టీఆర్‌తోనూ ఓ భారీ ప్రాజెక్టును అనౌన్స్ చేసేశాడు. ప్రశాంత్ నీల్ తన తదుపరి ప్రాజెక్టును జూనియర్ ఎన్టీఆర్‌తోనే చేస్తాడని, ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన వర్క్‌నే చేస్తున్నాడని జోరుగా వార్తలు వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభాస్ పుట్టినరోజును పురస్కరించుకుని హొంబళే ఫిల్మ్స్ సంస్థ 'సలార్ 2' సినిమా షూటింగ్ ప్రారంభం అయిందని అధికారికంగా ప్రకటించింది. దీంతో ప్రశాంత్ లైనప్‌పై అనుమానాలు పెరిగిపోయాయి. వాస్తవానికి ప్రశాంత్ నీల్ ముందుగా జూనియర్ ఎన్టీఆర్ సినిమానే చేయాలని అనుకున్నా.. హొంబళే సంస్థ 'సలార్ 2'నే కంప్లీట్ చేయాలని పట్టుబట్టినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ప్రభాస్ ఇప్పుడు వరుసగా 'ది రాజా సాబ్'తో పాటు 'ఫౌజీ' మూవీలను చేసేందుకు ప్లాన్ చేసుకున్నాడు. కాబట్టి 'సలార్ 2' మూవీకి ఇప్పట్లో డేట్లు కేటాయించలేడు. కాబట్టి ఈ విషయంలో ప్రశాంత్ నీల్ సేఫ్ అయిపోయాడని అనుకోవచ్చు. జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇప్పుడు 'వార్ 2' సినిమా షూటింగ్‌లోనే పాల్గొంటున్నాడు. వచ్చే జనవరి లేదా ఫిబ్రవరి వరకూ అతడు కూడా ఖాళీగా ఉండడు. కాబట్టి అప్పటి వరకూ ప్రశాంత్ తన పనులతో తాను బిజీగా ఉండొచ్చు. ఆ తర్వాత ఎన్టీఆర్ సినిమాను పట్టాలెక్కించే అవకాశం ఉంది. అంటే ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ ఓటు తారక్‌కు మాత్రమే వేయాలని చూస్తున్నట్లు చెప్పుకోవచ్చు.

# నా విలువను పెంచదు..



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న భామల్లో ఒకరు సాయి పల్లవి. ఈ బ్యూటీ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి అమరన్. శివకార్తికేయన్ నటిస్తోన్న ఈ చిత్రం అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. సాధారణంగా బాలీవుడ్ సెలబ్రిటీలు తమ స్టార్‌డమ్, మార్కెట్‌ను పెంచుకునేందుకు పీఆర్ ఏజెన్సీలను పెట్టుకుంటారని తెలిసిందే. అమరన్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న సాయిపల్లవి బీటౌన్‌లో పీఆర్ మాఫియా గురించి చెప్పుకొచ్చింది. తన ఇమేజ్‌ను పెంచుకోవడానికి పీఆర్ ఏజెన్సీ ఆఫర్‌ను తిరస్కరించిందట సాయిపల్లవి. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. బాలీవుడ్‌కి చెందిన ఓ వ్యక్తి ప్రొఫెషనల్‌గా నా ఇమేజ్‌ను మరింత పెంచుకునేందుకు ఏజెన్సీ అవసరమా..? అని అడిగాడు. అలా చేస్తే నేను లైమ్‌లైట్‌లో ఉంటా. అందరూ నా గురించి మాట్లాడతారని అతడు చెప్పాడు. నేను మాత్రం వద్దని చెప్పాను. ఎందుకంటే పీఆర్ ఏమీ ఇవ్వదు. అంతేకాదు పీఆర్ నా విలువను పెంచదు. నా గురించి తరచూ మాట్లాడితే జనాలకు విసుగు వస్తుంది. నేను ఖాళీ పబ్లిసిటీ కంటే నిజమైన అనుబంధానికి ఎక్కువ విలువ ఇస్తానని చెప్పుకొచ్చింది సాయిపల్లవి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సాయిపల్లవి మరోవైపు నాగచైతన్య హీరోగా నటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇందులో శ్రీకాకుళం అమ్మాయి సత్యగా కనిపించనుంది. హిందీలో రామాయణతోపాటు టైటిల్ ఫిక్స్ కాని మరో సినిమా కూడా చేస్తోంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## వాసవి సేవాదళ్ అధ్యక్షులుగా రావికంటి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 19, (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రావికంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవం మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ కాలువ సుజాత, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ మహిళ అధ్యక్షురాలు మాధవి, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నాగేష్, సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో న్యూ మణికంఠ స్టేషనరీ జనరల్ స్టోర్ ప్రారంభం...



**- స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించినారు.**

**- షాపు ఓనర్ కులిపే మల్లేశం.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 19.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.న్యూ మణికంఠ స్టేషనరీ అండ్ జనరల్ స్టోర్ బుక్స్ షాపు ప్రారంభోత్సవం. ముఖ్య అతిథులు స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించినారు. షాపు ఓనర్ ఉలిపే మల్లేశం కవిత మాట్లాడుతూ. మా షాపులో సరసమైన ధరలకు, స్కూల్ విద్యార్థులకు, కాలేజీ విద్యార్థులకు, నోట్ బుక్స్ లు, స్కూల్ బ్యాగులు,కాలేజీ బ్యాగులు,స్టడీ మెటీరియల్స్,స్పోర్ట్స్ మెటీరియల్, ఆఫీసు మెటీరియల్స్, నాణ్యమైన వస్తువులు హోల్సేల్ రేటుకు అమ్మబడునని షాపు ఓనర్ మాట్లాడినారు. మండల నాయకులు జిల్లా నాయకులు, కురుమ సంఘం అధ్యక్షులు కూనపురి శంకర్, సాయిని యాదగిరి ఎమ్మె లింగయ్య కొమురయ్య,నాతాల గూడెం గ్రామస్తులు జట్ట నరసింహ ఎమ్మే లక్ష్మయ్య ఉల్లిపే కృష్ణ నారి మల్లేశం బాలం నరసింహ మోటి నరసింహ పల్సం వెంకటేష్ రాజయ్య పాల్గొన్నారు.

## ఒకేసారి నాలుగు కొత్త బండ్లు తీసుకువచ్చిన హీరో మోటోకార్ప్

దేశీయ ద్విచక్ర వాహన తయారీ దిగ్గజం హీరో మోటోకార్ప్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఒకేసారి నాలుగు కొత్త బైకులను పరిచయం చేసింది. ఢిల్లీలో ఏర్పాటు చేసి భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో-2025లో ఏక కాలంలో నాలుగు కొత్త మోడళ్లను ఆవిష్కరించింది. ఇందులో ఎక్స్ ట్రీమ్-250ఆర్, ఎక్స్ పల్స్-210 బైకులతో పాటు, జూమ్ 125, జూమ్ 160 స్కూటర్లను కూడా ఆవిష్కరించింది. యువతను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త ద్విచక్ర వాహనాలను హీరో మోటోకార్ప్ తీసుకువచ్చినట్టు వాటి డిజైన్ చూస్తే అర్థమవుతోంది. స్పోర్టీ లుక్ తో చూడగానే ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇందులో హీరో ఎక్స్ ట్రీమ్-250ఆర్ ప్రారంభ ధర రూ. 1.80 లక్షలు (ఎక్స్ షోరూమ్) కాగా... జూమ్-125 స్కూటర్ ధర రూ.86,400 (ఎక్స్ షోరూమ్). ఈ కొత్త మోడళ్లలో అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. లిక్విడ్ కూల్డ్ ఇంజిన్, డీఓహెచ్ సీ మోటార్, టీఎఫ్ టీ డిస ప్లే, బ్లూటూత్ సహిత డిజిటల్ స్పీడోమీటర్ కన్సోల్, ఫోన్ చార్జర్, 4 వాల్వ్ టెక్నాలజీ, ఏబీఎస్ ఫ్రంట్ డిస్క్ బ్రేక్స్, డ్యూయల్ చాంబర్ హెడ్ ల్యాంప్స్, స్మార్ట్ కీ వంటి ఫీచర్లు పొందుపరిచారు.

# 73 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

-హౌసింగ్ కాలనీకి అన్ని మౌలిక సదుపాయాలు కల్పన

- త్వరలో లబ్ధిదారుల ఎంపిక రాష్ట్రంలోనే ఒక ఆదర్శకాలనిగా తీర్చిదిద్దా

- హుజూర్నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు డబుల్ రోడ్లు, సాగునీరు ,త్రాగునీరు అందించడమే నా ధ్యేయం

- రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 19హుజూర్నగర్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ముందుగా హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ప్రక్కనగల స్థలంలో 14 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఐటిఐ బిల్డింగ్ శంకుస్థాపన చేశారు ,అనంతరం హౌసింగ్ కాలనీ పనులను పరిశీలించి అన్ని బ్లాకులను పనులు పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని హౌసింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. కాలనీ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. అక్కడినుండి లింగగిరి గ్రామంలో లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, అలాగే అమరవరం గ్రామంలో అమరవరం నుండి అలింగాపురం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 23 కోట్లతో జరిగే పనులకు శంకుస్థాపన చేశారు, మఠంపల్లి మండలం చౌటపల్లి గ్రామంలో మేళ్లచెరువు నుండి చౌటపల్లి వరకు 10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు, శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనె ఆదర్శ కాలనీగా హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ని తీర్చిదిద్దుతానని, కాలనీకి అన్ని మౌలిక వసతులు కల్పించి త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ కాలనీ 10 సంవత్సరాలుగా నా తపస్సని త్వరలో అన్ని పనులు పూర్తిచేస్తానని మంత్రి తెలిపారు. జాన్ పాడు, పాలకీడు మండలాలలో 5,560 ఎకరాలకు సాగునీరు అందించడం కొరకై 120 కోట్లతో జరుగుతున్న లిఫ్టు పనులను పరిశీలించడమైనదని పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలోని చదువుకున్న యువత కొరకు 40 కోట్ల రూపాయలతో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ పనులు మొదలు పెట్టామని, ఇప్పుడు 14 కోట్లతో బేసిక్ ఐటిఐ బిల్డింగ్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని, దీనివలన ఎంతోమంది యువత ఉద్యోగాలు పొందగలుగుతారని మంత్రి అన్నారు. విద్యా ,వైద్యం, విద్యుత్తు, అన్ని విషయాలలో ముందుకు పోతున్నామని హుజూర్నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఒకటవ స్థానాలలో నిలుపుతానని మంత్రి తెలియజేశారు. లింగగిరి నుండి కల్మల్ చెరువు వరకు 13 కిలోమీటర్ల రోడ్డు 26 కోట్ల రూపాయలతో నిర్మించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ రోడ్డు వలన లింగగిరి, సర్వారం, గానుగబండ, గార కుంట తండా మిగిలిన చిన్న చిన్న తండాలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా సింగిల్ రోడ్డు ఉండకూడదు అన్ని డబల్ రోడ్లుగా మార్చి ప్రజలకు సౌకర్యవంతంగా చేయాలని మంత్రి పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రైతు భరోసా, పథకాలకు క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించారని లబ్ధిదారుల పేర్లను జాబితాను జనవరి 21 నుంచి 24 తారీకు వరకు జరిగే గ్రామసభలలో ప్రదర్శిస్తారని జాబితాలో తమ పేర్లు లేనియెడల ఆందోళన చెందనఅవసరం లేదని గ్రామ సభలో దరఖాస్తులు అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. రేషన్ కార్డు జారీకి సంబంధించి అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు కార్డులు అందజేస్తామని అన్నారు. గ్రామ సభల్లో , ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించిన వాటిని పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందజేస్తామని పేర్కొన్నారు. గ్రామ సభలలో మీ అభిప్రాయాలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



పథకంలో భూములేని కూలీలు ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని కి వెళ్లిన వారె అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, మండల అధికారులు అందుబాటులో ఉంటారని, సమస్యలు ఉంటే ప్రజలు వారిని అడిగి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. జనవరి 26 నుండి 4 పథకాలు అమలు పరుస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇల్లు లేని వారు గ్రామసభలో దరఖాస్తులు పెట్టుకోవచ్చు అని తెలిపారు. గ్రామ సభలలో ప్రజాభిప్రాయాలు పరిగణములోకి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఆర్ అండ్ బి సీతారామయ్య, డీఈ,ఏఈ, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 1998-1999 బ్యాచ్ 10 వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 19, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట, పాటలు, చిలిపి పనులు, కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు, గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సెయింట్ మేరీస్ హై స్కూల్ గజ్వేల్ పాఠశాలలో 1998-1999 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల



ఆత్మీయ సమ్మేళనం పండుగగా జరిగింది. ఈ వేడుకకి ఆకర్షణీయంగా మారింది. రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచారినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే తలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, తమ కుటుంబ పరిస్థితులు, నాటి చిలిపి చేష్టలను, క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గురువులు నర్సింలు, ప్రసాద్, శ్రీనివాస్, సర్వేశ్వరరావు, అచ్చిత్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, విద్యార్థులు జంగం రమేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, రవీందర్, రజినీకాంత్, వెంకటేష్, నాగేష్, కిరణ్ కుమార్, భాగ్యలక్ష్మి, స్రవంతి, ధనలక్ష్మి, మంగమ్మ, రమాదేవి, పొన్నాల కుమార్ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 19, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ ఆదివారం 4 వ సంవత్సరం 203 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశంగౌడ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద రోగులకు వారి బంధువులకు అల్పాహారం పంపిణీ చేయడం



జరుగుతుందని, అందులో భాగంగా ఆదివారం నుండి 15 రోజుల పాటు డాక్టర్ చంద్రారెడ్డి సౌజన్యంతో అల్పాహారం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ చంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటిపండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రా రెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ డాక్టర్ చంద్రా రెడ్డి, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ టీచర్ సత్యనారాయణ, లయన్ భాస్కర్, లయన్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న దేవుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి...

**- తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ గారి కృషి తో ఈ ప్రాంతానికి కాళేశ్వరం జలాలు...**

**- సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామం లో జరిగిన మల్లన్న దేవుని ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు..**

సిద్దిపేట, జనవరి 19 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ గ్రామం లో ఇర్కోడ్ గుట్ట పై వెలసిన మల్లన్న దేవాలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ఇర్కోడ్ మల్లన్న కొమురవెల్లి మల్లన్న



ఉత్సవాలు ఒకేరోజు జరగడం సంతోషంగా ఉందన్నారు. ఇర్కోడ్ మల్లన్న ను చూస్తే కొమురవెల్లి మల్లన్న ను చూసినంత ఆనందం ఉందన్నారు. కొమురవెల్లి మల్లన్నను చూసినంత పుణ్యం దక్కాలని,



ప్రజలందరూ సంతోషంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి తో ఈ ప్రాంతం కాళేశ్వరం జలాలతో రంగనాయక సాగర్ విరాజిల్లుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## నేడు జరిగే వేల "గొంతులు, "లక్షల డప్పుల మాదిగల డప్పు కళాకారుల మహా సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయండి "

### - ఏమ్మెస్పి సీనియర్ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 19(తెలంగాణ పత్రిక)మాదిగ డప్పు కళాకారుల ఆధ్వర్యంలో జరిగే సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం కోసం హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగలు మాదిగ ఉప కులాలు డప్పులతో వేలాదిగా తరలివచ్చి ఎస్సీల వర్గీకరణ సాధనలో ముందు వరుసలో ఉండాలని ఏమ్మెస్పి సీనియర్ నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ తెలిపారు.ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ, కవులు, గాయకులు, కళాకారులు, మేధావులు, ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారు.ఎస్సీ ల వర్గీకరణ సామాజిక న్యాయాన్ని కోరే ఎస్సీ ఎస్టీ, బీసీ, అగ్రకుల మేధావులు మాతో పాటు వచ్చి. ఎస్సీ ల వర్గీకరణ సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## గుడుంబా అక్రమ రవాణా చేస్తున్న ఆరుగురు అరెస్ట్

### -ఒక బైక్ 40 లీటర్లు గుడుంబా స్వాధీనం



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 19 (తెలంగాణ పత్రిక)గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం తెల్లవారు ఝామున రూట్ వాచ్ నిర్వహించి నందనాయక్ తండా నుండి గీసుకొండ కు బైక్ పై గుడుంబా రవాణా చేస్తున్న భూక్యా రాజు, భూక్యా మమత లను అరెస్ట్ చేసి వారివద్ద నుండి ఒక బైక్, (20) లీటర్ల గుడుంబా ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ మేరకు జాన్ పాక లో దాడులు నిర్వహించి గుడుంబా అమ్ముతున్న వాంకుడోత్ అఖిల్, గండ్రకోట విజయ,తేజవత్ సురేష్, తేజవత్ కస్నా అనే నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి (20) లీటర్ల గుడుంబా నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దాడులలో ఎక్సైజ్ సీఐ తాతాజీ, ఎస్సైజ్యోతి, పద్మ సిబ్బంది లక్ష్మణ చారీ, శ్రీనివాస్, సత్తయ్య పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం....

### - మంత్రి కొండా సురేఖ

నంగునూరు, జనవరి 19 (తెలంగాణ పత్రిక):పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకు పోయిందని, ఈ పరిస్థితిలో అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం రాత్రి ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ఇంచార్జీ పూజల హరికృష్ణ, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. వీటిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు ఉన్నాయని, వీటిని సమర్ధవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు భరోసా నుంచి వ్యవసాయానికి ఉపయోగపడని భూములను మాత్రమే తొలగిస్తామని తెలిపారు. వ్యవసాయానికి యోగ్యమైన ప్రతి గుంట భూమికీ రైతు భరోసా అందిస్తామని పేర్కొన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతోందన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ళుగా కుటుంబంలో పెళ్ళైన కొడుకులకు, కూతుర్లకు పిల్లలు పుట్టారని, బీఆర్ఎస్ పాలనలో కార్యాలయాల చుట్టూ తిరిగినా ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేయలేదని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుపేదలకు రేషన్ కార్డులను మంజూరు చేయాలని నిర్ణయించిందని చెప్పారు. స్థానిక సంస్థల



ఎన్నికల్లో జెడ్పీటీ టిసి, ఎంపీటీసి, సర్పంచ్ అన్ని స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలో లేని సమయంలో పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని చెప్పారు. అయినా పట్టుదలతో కాంగ్రెస్ పార్టీని వీడకుండా ఉండడం గొప్ప విషయమని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇబ్బందులు పడిన సందర్భాలు ఎక్కువగానే ఉన్నాయని పేర్కొన్నారు. సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా ఎక్కువ ఇబ్బందులు పడినప్పటికీ కాంగ్రెస్ పార్టి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు. మన కుటుంబం బాగుంటే సరిపోతుందని అనుకోవడం చాలా తప్పు అని, పక్క వాళ్ళు మన ఊరు వాళ్ళు బాగుండాలని కోరుకున్న వారే తప్పకుండా మంచి గొప్ప నాయకులు అవుతారని చెప్పారు. కార్యకర్తల సమస్యలను పరిష్కరించేందుకు 15 రోజులకు ఒకసారి



సిద్దిపేట జిల్లాకు వస్తానని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గ సమస్యల పరిష్కారం చేయడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

## కూలిందన్న కాళేశ్వరం నుంచి నీళ్ళు ఎలా వచ్చాయి....?

నంగునూరు, జనవరి 19 (తెలంగాణ పత్రిక):కాళేశ్వరం కుంగింది.. కూలిందని కాంగ్రెస్ పెద్దలు, మంత్రులు అబద్ధపు ప్రచారాలు చేసి అదే కాళేశ్వరం నీటిని రంగనాయక సాగర్ లెఫ్ట్ మెన్ కెనాల్ ల్లోకి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంఛార్జి మంత్రి కొండా సురేఖ నీటిని ఎలా విడదల చేశారో చెప్పాలని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్లు వేముల వెంకట రెడ్డి, రాగుల సారయ్య , ఎడ్ల సోమిరెడ్డి లు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో 13 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క హామీలను సంపూర్ణంగా పూర్తి లేదని వారు ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రూ.15 వేల రైతు భరోసా, రూ.2 లక్షల సంపూర్ణ రైతు రుణమాఫీ, ప్రతి మహిళకు రూ.2,500ల హామీలను అమలు చేయకుండా పథకాలకు ఎగనామం పెట్టి రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మండిపడ్డారు. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి నేడు రూ.12 వేలు



మాత్రమే ఇస్తామని ప్రకటించడం సిగ్గు చేటన్నారు. కాళేశ్వరం వృధా అని దాని వల్ల ఫలితం ఏమి లేదని పిచ్చి ప్రేలాపనలు చేసిన కాంగ్రెస్ పెద్దలు, మంత్రులు వారి హయాంలోనే గత సంవత్సరం నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుందని, కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగానే వాన కాలంలో రికార్డు స్థాయిలో పంట దిగుమతి వచ్చిందని చెప్పారు. హామీలను అమలు పరచి ప్రజల మన్ననలు చూరగొనాలే తప్ప, నిత్యం బీఆర్ఎస్ పార్టీ పైనా, కెసిఆర్, కేటీఆర్, హరీశ్ రావుల పైన లేనిపోని అభాండాలు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం మానుకోవాలని సూచించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీ పైన లేనిపోని విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, కోల రమేశ్ గౌడ్ , తాళ్లపల్లి వీరయ్య గౌడ్, చెలికాని మల్లేశం, వేణు చక్రవర్తి, యాదగిరి, రాంరెడ్డి, ఆజీజ్, ఆకుబత్తిని రాము, రచ్చ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి..



హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 19 (తెలంగాణ పత్రిక)హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఎల్కుర్తి గ్రామానికి చెందిన అంగడి వైశాలి హైదరాబాద్ లో పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం చదువుతుంది. అయితే ఇటీవల వైశాలి తల్లీ మరణించగా చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని విద్యార్థిని వైశాలికి హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో కడియం ఫౌండేషన్ ద్వారా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రూ. 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదని, చదువుతోనే పేదరికన్ని జయించాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. క్రమశిక్షణ, నిబద్ధతతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదాసి అరుణ యాదగిరి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యాద కుమారస్వామి, మాచర్ల సదానందం, రమ, స్వరూప, శారద తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం

నార్సింగి జనవరి 19 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి చెందగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రం శివారు జాతీయ రహదారి 44 పై మేవాతీ ధాబా వద్ద చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపేట్ మండలం బచ్చురాజ్ పల్లి గ్రామానికి చెందిన చిమ్మనమైన సురేష్ (27) తండ్రి రాజు,వృత్తి వ్యవసాయం,ఆదివారం స్వంత పని నిమిత్తం తన ద్విచక్ర వాహనం పై నార్సింగి మండల గ్రామమైన జప్తి శివునూరు కు చెందిన తన మిత్రుడు మైలారం ప్రసాద్ ను వెంట తీసుకుని చేగుంట కు వెళుతూ మార్గ మధ్యంలో నార్సింగి శివారులోని మేవాతీ ధాబా వద్ద కు చేరుకోగా రామాయంపేట మండలం రాయిలాపూరు గ్రామానికి చెందిన



చాకలి సురేష్ తన కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని వెనుక వైపు నుంచి బలంగా ఢీ కొట్టాడు.బలంగా ఢీ కొట్టడం వల్ల వాహనం నడుపుతున్న సురేష్ కింద పడి తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా వెనుక కూర్చున్న ప్రసాద్ కూడా గాయపడ్డాడు.విషయం తెలుసుకుని ఇద్దరినీ అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తరలించగా చిమ్మనమైన ప్రసాద్ మృతి చెంది నట్లుగా వైద్యులు తెలిపారు.ప్రసాద మృత దేహానికి పోస్ట్ మార్టం నిమిత్తం పోస్ట్ మార్టం గది కి తరలించగా, గాయపడిన ప్రసాద్ కు చికిత్స అందిస్తున్నారు.మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు.

## కుంభమేళాలో నాగసాధువు కర్రసాము...

ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా నిలుస్తున్న కుంభమేళాలో నాగసాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో గత ఆరు రోజులుగా జరుగుతున్న కుంభమేళాలో నాగసాధువులు తమ వేషధారణ, విన్యాసాలతో అందరి చూపులను తమవైపు తిప్పుకుంటున్నారు.తాజాగా కొందరు నాగసాధువులు కర్రసాము ప్రదర్శించారు. వారిలో ఓ సాధువు అమితవేగంతో కర్రను తిప్పుతూ, దాదాపు శివతాండవాన్ని తలపించాడు. పొడవైన జుట్టుతో ఉన్న అతడు కర్రసాము చేస్తుంటే, శివుడు త్రిశూలంతో నర్తిస్తున్నట్టే అనిపించింది. హరహర మహాదేవ్... శంభో శంకర అంటూ ఇతర సాధువులు నినాదాలు చేస్తుండగా, ఆ నాగసాధువు తన విద్యను అద్భుతంగా ప్రదర్శించాడు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

## పూర్వ విద్యార్థుల 98-99.వ బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

### - బృందావనంలో కలిసిన 25 సంవత్సరాల విద్యార్థులు

కొడిమ్యాల జనవరి 19.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామం కొండగట్టు మార్గంలో ఉన్న బృందావనం గార్డెన్ లో 25 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఆదివారం బృందావనం గార్డెన్ రిసార్ట్స్ లో19 98 - 99 సంవత్సరంలో వివేకానంద పాఠశాల పూడూరు లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేసి ఆనందంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన గురువులను లక్ష్మణ్ భాస్కరాచార్య, ఐలయ్య, సత్యానందం ,లక్ష్మణులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గత జ్ఞాపకాలను స్మృతులను నెమరు వేసుకున్నారు . ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉన్న అందరూ కలిసి సామాజిక కార్యక్రమాలలో గ్రామ అభివృద్ధిలో పాఠశాల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ



కార్యక్రమంలో గంగయ్య సురేష్ సాదుల్ల, సత్యం, ఐలయ్య, కృష్ణ, ఆంజనేయులు, అనిల్, స్వప్న, గంగ జమున, నాగలక్ష్మి, మంజుల, సుమలత, రజిత, మమత తదితరులు పాల్గొన్నారు.

# అంకాపూర్‌లో భారీ కుంభకోణం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 19ఆదర్శ గ్రామానికి అవినీతి మరకబయటపడిన మార గంగారెడ్డి అవినీతి భాగోతంమార్క్ ఫెడ్ చైర్మన్ గా మక్కల కొను గోళ్లలో రూ. కోట్లు స్వాహాపీఏసీఎస్ చైర్మన్ గా రూ.30 లక్షలు కొట్టేసిన వైనంసర్కారు అనుమతి లేకుండా సొసైటీ గోదాం అమ్మకంరూ.25లక్షలకు గోదాంను కొను క్కున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిఅమ్మడానికి చైర్మన్ ఎవరు?కొనుక్కోవడానికి ఎమ్మెల్యే ఎవరు?నిలదీస్తున్న అంకాపూర్ రైతాంగంవారిద్దరూ తులసివనంలో గంజాయి మొక్కలని ప్రజల ఆగ్రహంగోదాం అమ్మితే వచ్చిన రూ. 25 లక్షలకు లెక్కచెప్పని చైర్మన్గురడి రెడ్డి సంఘం ఇచ్చిన మరో రూ.5 లక్షలూ హుష్ కాకిమొత్తం రూ.30 లక్షలను మార గంగారెడ్డి స్వాహా చేశారని ఆరోపణలుసొసైటీ చైర్మన్ నిర్వాకం పై రగిలి పోతున్న అంకాపూర్ రైతాంగంరూ.30లక్షలకు లెక్కలు చూపాలని నిలదీసిన సొసైటీ డైరెక్టర్ వినోద్ రెడ్డిచైర్మన్ అవినీతి భాగోతం పై సొసైటీ కార్యదర్శికి ఫిర్యాదుతనపై ఫిర్యాదు చేసిన వినోద్ రెడ్డి పై చైర్మన్ రుసరుసలునెల రోజుల తర్వాత లెక్కలు చెబుతానని నిర్లక్ష్యంగా సమా ధానంనెల గడిచినా లెక్క చెప్పక పోవడంతో ఆందోళనకు దిగిన వినోద్ రెడ్డిఒంటరిగానే నిరాహారదీక్షకు దిగిన వైనంనిరాహారదీక్షపై వీడీసీ చైర్మన్ బెదిరింపులుఅవినీతిని ప్రశ్నించినందుకు రూ12 వేల జరిమానఅంకాపూర్ అవినీతి పురాణంపై సీఎం రేవంత్ సీరియస్?ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి పై అసహనంఅవినీతిపై ఆరాతీస్తున్న ఇంటెలిజెన్స్ వర్గాలు ఆదర్శ గ్రామంగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినఅంకాపూర్ లో అవినీతి కుంభకోణం వెలుగుచూసింది.అంకాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గుటకాయ స్వాహా ఉదంతంతో ఆదర్శ గ్రామానికి అవినీతి మరక అంటుకుంది. బయటపడిన స్థానిక పీఏసీఎస్ చైర్మన్ మార గంగారెడ్డి అవినీతి భాగోతం అంకాపూర్ గ్రామ రైతాంగానికి తలవంపులు తెచ్చేదిగా ఉంది.మార్క్ ఫెడ్ చైర్మన్ గా కూడా ఉన్న గంగారెడ్డి మక్కల కొను గోళ్లలోనూ రూ. కోట్లలో కుంభకోణానికి పాల్పడ్డారని పెద్దఎత్తున ఆరోపణలొచ్చాయి.తాజాగా అంకాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గా అవినీతికి పాల్పడి రూ.30 లక్షలు కొట్టేసిన వైనం వెలుగు చూసింది.ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా సొసైటీ గోదాంను మార గంగారెడ్డి అమ్ము కున్నారని ఆయనపై వచ్చిన తాజా అభియోగం. నాలుగు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన ప్రస్తుత ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రూ.25లక్షలకు గోదాంను కొనుక్కున్నారు. దీంతో ఆగ్రహం కట్టలు తెంచుకున్న కొందరు అంకాపూర్ రైతులు అమ్మడానికి చైర్మన్ గంగారెడ్డి ఎవరు?కొనుక్కోవడానికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఎవరు? అని నిలదీస్తున్నారు.వారిద్దరూ అంకాపూర్ ఆదర్శం గ్రామ తులసివనంలో గంజాయి మొక్కలని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాగా గోదాం అమ్మితే వచ్చిన రూ. 25 లక్షలకు లెక్కచెప్పని చైర్మన్ గంగారెడ్డిగురడిరెడ్డి సంఘం సొసైటీకి ఇచ్చిన మరో రూ.5 లక్షలను కూడా మాయం చేశారని, దీంతో కలిపి మొత్తం రూ.30 లక్షలను మార గంగారెడ్డి స్వాహా చేశారని ఆరోపణలు వినవస్తున్నాయి.సొసైటీ చైర్మన్ నిర్వాకంపై అంకాపూర్ రైతాంగంరగిలి పోతోంది.ఈ నేపథ్యంలో రూ.30లక్షలకు లెక్కలు చూపాలని సొసైటీ డైరెక్టర్ వినోద్ రెడ్డి నిలదీశారు.ఆయన చైర్మన్ గంగారెడ్డి అవినీతి భాగోతం పై సొసైటీ కార్యదర్శికి ఫిర్యాదు కూడా చేశారు. దీంతో తనపై ఫిర్యాదు చేసిన వినోద్ రెడ్డిపై చైర్మన్ గంగారెడ్డి రుసరుసలాడుతున్నారు. అంతా నాయిష్టం. లెక్కలు చెప్పాను. ఏం చేసుకుకుంటావో చేసుకో అని గంగారెడ్డి అహంకారం ప్రదర్శించాడు. దీనిపై ఏమాత్రం వెనక్కితగ్గని వినోద్ రెడ్డి లెక్కలు చూపాల్సిందేనని పట్టుబట్టాడు. దీంతోనెల రోజుల తర్వాత లెక్కలు చెబుతానని నిర్లక్ష్యంగా సమా ధానం ఇచ్చిన మార గంగారెడ్డి నెల గడిచినా లెక్క చెప్పక పోవడంతో వినోద్ రెడ్డి ఆందోళనకు దిగాడు. ఒంటరిగానే నడిగ్రామంలో నిరాహారదీక్ష చేపట్టాడు.నిరాహారదీక్షకు దిగిన వినోద్ రెడ్డిపై వీడీసీ చైర్మన్ దీక్షా శిబిరం వద్దకు వచ్చి బెదిరింపులకు దిగాడు. అవినీతిని ప్రశ్నించినందుకు రూ12 వేల జరిమాన విధిస్తున్నట్లు ప్రకటించాడు. ఇదిలావుండగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అంకాపూర్ పీఏసీఎస్ చైర్మన్ గా ఆ తరువాత మార్క్ ఫెడ్ చైర్మన్ గా పదవులు సాధించి కోట్ల రూపాయలు కూడబెట్టుకున్న మార గంగారెడ్డి తన అవినీతి భాగోతాన్ని కప్పిపుచ్చుకునేందుకు అధికార కాంగ్రెస్ పంచన చేరారు. పేరుకు అధికార కాంగ్రెస్ లో ఉన్నా స్థానిక బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో సఖ్యతగా ఉంటూ ఇద్దరూ అవినీతి సొమ్మును పంచుకుంటు న్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గంగారెడ్డి ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ రెడ్డికి కూడా గంగారెడ్డి అవినీతిలో వాటా ఉన్నదని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ క్రమంలో అంకాపూర్ అవినీతి పురాణంపై సీఎం రేవంత్ సీరియస్ గా ఉన్నట్లు కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు. అసలు గంగారెడ్డి ని పార్టీలోకి ఎందుకు తీసుకొచ్చారనిఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి పై కాంగ్రెస్ పెద్దలు అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.గంగారెడ్డి అవినీతిపై ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరాతీస్తున్నట్లు సమాచారం. కాగా అనుమతి లేకుండా గోదాం అమ్మి రూ. 25లక్షలు, గురడి రెడ్డి సంఘం ఇచ్చిన మరో రూ. 5లక్షలు స్వాహా చేసిన మార గంగారెడ్డి అవినీతి భాగోతంపై వెంటనే ప్రభుత్వం విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అంకాపూర్ గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# టిఎస్-టిడబ్ల్యూటియు డైరీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి 19,తెలంగాణ పత్రిక గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు సంఘం పీజీ హెడ్ మాస్టర్ అసోసియేషన్ కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా శాఖా ఆధ్వర్యంలో అసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవా లక్ష్మీ చేతులమీదుగాటిఎస్-టిడబ్ల్యూటియు డైరీ నూతన సంవత్సర 2025 క్యాలెండర్లను ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార ఎజెండానే ప్రధాన కర్తవ్యం కావాలని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులు కు అన్ని విధాలా సహాయ సహకారం అందించాలని గిరిజన మారుమూల ప్రాంతం లో పని చేసే గిరిజన ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం స్థాపించడం ఈ సంఘం ద్వారా ఎంతోమంది గిరిజన ఉద్యోగుల సమస్యలు పరిస్కారం అయిందని. మున్ముందు కూడా ఇదే స్ఫూర్తి తో ముందుకెళ్లాలని,ఎప్పటికి మా సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ ఈవిద్య సంవత్సరం లో పెండింగ్ లో ఉన్నా ఉద్యోగుల సమస్యలు పరిస్కారం ఆయె విధంగా సంఘం కృషి చేస్తుందని ముఖ్యంగా సిఆర్టి ఉపాధ్యాయుల సమస్యలు పైనా రాజి లేని పోరాటం చేస్తామని చెప్పారు, కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, మడావి గోపాల్ , పీజీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పూర్కా ఉద్దవ్ ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణారావ్, జిల్లా గౌరవ అధ్యక్షులు సిఎజ్ ప్రసాద్, పీజీ హెడ్ మాస్టర్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.అశోక్, సంయుక్త కార్యదర్శి, వెద్మ యస్వంత్ కోశాధికారి కూడ్మేత అనంత్ కార్యదర్సులు, కొట్నాక్ యాదవ్ రావ్, రవీందర్ పర్చాకి హన్మంత్రావ్,కూడ్మేత జంగు పెందోర్ భీంరావ్, కుంరం భీము,జిల్లా సహాయ కార్యదర్శి పెందోర్ విశ్వేశర్, జాదవ్ ప్రఫుల్ ఆత్రం పెంటయ్య, నాంపల్లి లక్ష్మినారాయణ,సుర్పం రవీందర్ జర్పుల విజేష్, మధు, కొడప సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి కిట్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 19(తెలంగాణ పత్రిక)హసన్పర్తి కిడ్స్ వాకర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు నాగమల్ల సుధీర్,ఉపాధ్యక్షులు బొక్క కుమార్, కోమల్లా రాజేశ్వర రెడ్డి, కరట్ల పెల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గుండమీది విజయ్ మోహన్,కోశాధికారి గూడూర్ లక్ష్మీనారాయణ,సంయుక్త కార్యదర్శి కాలే యాదగిరి, ఆజ్మీమీర గణేష్,గొల్లపెల్లి సుదర్శన్,డైరెక్టర్స్‌మస్నకుమారస్వామి,ఏర ంకొండరమేష్,గంగినేనిరవికుమార్,తోకల ప్రభాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, ముఖ్య గౌరవ సలహా దారులుబోడ యుగంధర్,ఆకుల సదానందం,కీర్తి సూరయ్య, లు ఎన్నికయ్యారు.

# కోటగిరి మైనార్టీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**- ప్రిన్సిపాల్ డాక్టర్ ముబీన్.**

కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 19. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణా మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాయ్స్-1 2025బి26 విద్యా సంవత్సరానికి మైనార్టీ విద్యార్థులు మైనార్టీయేతర విద్యార్థులకు నుండి ఆన్లైన్ ఆఫ్ లైన్ అడ్మిషన్లు ప్రారంభించబడ్డాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ పాత్రికేయులతో తెలిపారు. దరఖాస్తులు చేసుకోవాల్సిన చివరి తేదీ ఫిబ్రవరి నెల 28వ 2025 సం.. వరకు ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ నంబర్లకు 9154365020, 9493040786, 949471 6816, సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ముబిల్ విద్యార్థులకు తెలిపారు.

# వడ్ల చోరీ కేసు చేదించిన నెల్లికుదురు పోలీస్..





**- 11 కేసుల్లో 359 బస్తాలు స్వాధీనం.**
**- అపహరణ వడ్ల విలువ రూ.4,00,000 లు..**
**- దొంగలు అరెస్ట్..8మంది పై కేసు నమోదు..**
**- వివరాలు వెల్లడించిన ఎస్సై రమేష్ బాబు.**

(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 19: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో వడ్ల బస్తాల దొంగతనం కేసు ఛేదించారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మేచరాజుపల్లి వద్ద సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అశోక లేలాండ్ కు చెందిన ట్రాలీ అనుమానాస్పదంగా వేగంగా వస్తోంది. దానిని ఆపి పరిశీలించగా 50 వడ్ల బస్తాలున్నాయి. ఇవి ఎక్కడివని డ్రైవర్ హలవత్ సాగర్ (రాయపర్తి మండలం,కొత్తూరు) ను విచారించగా, కేసముద్రం మార్కెట్లో బానోతు రాము, బానోతు నెహ్రూ అనే వ్యక్తులకు అమ్మడానికి వెళ్తున్నట్లు చెప్పాడు. దీంతో పూర్తిస్థాయిలో విచారించగా, మహబూబాబాద్ జిల్లా 4 దొంగతనాల్లో మేచరాజుపల్లి 50 బస్తాలు, ఇనుగుర్తి 20, తొర్రూరు 30, పూసపల్లి 30 బస్తాలు.వరంగల్ జిల్లాలో రాయపర్తి 104,నెక్కొండ 75, పర్వతగిరి 30 బస్తాలు మొత్తంగా 359 బస్తాలు అపహరణ చేసినట్లు బయటపడిందని ఎస్ఐ తెలిపారు. వీటిని కేసముద్రంలో స్వాధీనం చేసుకున్నామన్నారు.చోరీ కి పాల్పడిన కొత్తూరుకు చెందిన సాగర్, రాయపర్తికి చెందిన 5 గురు మైనర్ల తో పాటు వడ్లు కొన్న నెహ్రూ, రాముల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు వెల్లడించారు.

# కుప్పగండ్ల గ్రామంలో ఉచిత నీటి శుద్ధి కేంద్రం ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి






తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరోఐక్యత ఫౌండేషన్ సహకారంతో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కుప్పగండ్ల గ్రామంలో ఉచిత నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కేంద్రం దాదాపు రూ.3,00,000 (మూడు లక్షలు)తో నిర్మించబడింది. గత కొన్ని రోజులుగా గ్రామంలో నీటి కొరత సమస్యను స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, తన సొంత నిధులతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేసి, గ్రామస్తులకు త్రాగునీటి శాశ్వత పరిష్కారాన్ని అందించారు.ఈ సందర్భంగా, టీఏఎస్ కె సి .ఓ .ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట్లాడుతూ”కుప్పగండ్ల గ్రామంలో ఎప్పుడైనా ఏ సమస్య ఉన్నా, నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, త్రాగు నీరు అనేది ప్రజల ఆరోగ్యానికి సంబంధించేది. సురక్షితమైన నీటిని మాత్రమే పానిమాటకంగా తీసుకోవడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటాం. ఐక్యత ఫౌండేషన్ ద్వారా గ్రామాల్లో, నియోజకవర్గం అంతటా నీటి సమస్యలను పరిష్కరించేందుకు మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ, ప్రజలకు మంచి నీరు అందించే ప్రయత్నం చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా ఈ సేవలు కొనసాగుతాయి.” గ్రామస్థులు, స్థానిక నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి, ఈ నీటి ప్లాంట్ ద్వారా తమ సమస్యను త్వరగా పరిష్కరించినందుకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి,కుప్పగండ్ల యువ నాయకుడు మొక్తాల రమేష్,దామోదర్ రెడ్డి, చెన్నయ్య గౌడ్, శ్రీను సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్ సాగర్, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్, గోరటి జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు, మురళీ యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు, యువకులు, తదితరులు.

# సైఫ్ నటుడు అని తెలియదన్న నిందితుడు...

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ పై కత్తితో దాడి చేసిన నిందితుడ్ని ముంబయి పోలీసులు థానేలో అరెస్ట్ చేయడం తెలిసిందే. అతడి పేరు షరిఫుల్ ఇస్లామ్ షెజాద్. అతడ్ని ఓ బంగ్లాదేశీ జాతీయుడిగా గుర్తించారు. కాగా, తన స్టేట్ మెంట్ లో ఆ వ్యక్తి ఆసక్తికర అంశాలు వెల్లడించాడు. తాను చొరబడింది ఓ సెలబ్రిటీ ఇల్లు అని, తాను దాడి చేసింది ఓ నటుడిపై అని తనకు తెలియదన్నాడు. ఎవరో మామూలు వ్యక్తి అనుకునే ఆ ఇంట్లో ప్రవేశించానని తెలిపాడు. దాడి తర్వాత టీవీల్లో వార్తలు చూసి థానేకు పారిపోయానని వివరించాడు. తన ఫోన్ స్విచాఫ్ చేసి, అక్కడే ఉన్న ఓ లేబర్ క్యాంపులో తలదాచుకున్నానని తెలిపాడు. సైఫ్ అలీ ఖాన్ ఇంటి వెనుకభాగంలోని మెట్ల మీదుగా వచ్చి, ఏసీ పైపు ద్వారా లోపలికి చేరుకున్నానని నిందితుడు విచారణలో వెల్లడించాడు. .

# ముగిసిన సంక్రాంతి సెలవులు...

**- రేపటి నుంచి తెరుచుకోనున్న విద్యాసంస్థలు**
**- పిల్లలతో తిరుగు ప్రయాణమవుతున్న కుటుంబాలు**
**- అదనపు బస్సులు ఏర్పాటు చేసిన ఏపీఎస్ఆర్టీసీ**

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సెలవులు ముగిశాయి. రేపటి నుంచి విద్యా సంస్థలు తిరిగి తెరుచుకోనున్నాయి. ఈ నేపథ్యంలో, సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వచ్చిన వారు తిరుగు ప్రయాణమవుతున్నారు. దాంతో బస్సులు, రైళ్లు క్రిక్కిరిసిపోతున్నాయి. ఏపీలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పిల్లలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో కుటుంబాలతో పయనమవుతున్నారు. తిరుగు ప్రయాణమవుతున్న వారితో విజయవాడ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ లో రద్దీ విపరీతంగా పెరిగింది. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ పలు ప్రాంతాలకు స్పెషల్ బస్సులు ఏర్పాటు చేసింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలకు ఆర్టీసీ అదనపు బస్సులు తిప్పుతోంది. ఇవాళ విజయవాడ నుంచి ఆర్టీసీ 133 అదనపు బస్సులు నడుపుతోంది. ఈ స్పెషల్ బస్సుల్లో సాధారణ చార్జీలే వసూలు చేస్తున్నారు. అయితే, ఈ అదనపు బస్సుల్లో అడ్వాన్స్ బుకింగ్ సదుపాయం ఉండదని ఆర్టీసీ స్పష్టం చేసింది.

# క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి...



## - యువకులకు బిఆర్ఎస్ నాయకుల సూచన

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 19, (తెలంగాణ పత్రిక):చదువులతో పాటు ఆటలపై కూడా యువకులు దృష్టి సారించాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, తొగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డిలు పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని అహ్మదిపూర్ లో గ్రామ యువత ఆధ్వర్యంలో గజ్వేల్ ఏబీసి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ఓటమిని భవిష్యత్ గెలుపు కోసం మలుచు కోవాలన్నారు. టోర్నమెంట్ కోసం సహకారం అందిస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ను అభినందించారు. ఫైనల్ మ్యాచ్ వెంకట్రావుపేట - కుకునూర్ పల్లి జట్ల మధ్య జరగగా వెంకట్రావుపేట జట్టు రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విన్నర్ గా వెంకట్రావుపేట, రన్నర్ గా నిలిచిన కుకునూరుపల్లి జట్ల కెప్టెన్ లు లింగంపేట శివకోటి, అఖిల్ పాషాలకు ట్రోఫీతో పాటు నగదు పురస్కారం అందించారు. మ్యాన్ అఫ్ ది మ్యాచ్ పాత్కుల యాదగిరి, మ్యాన్ ఆఫ్ ద సీరీస్ అఖిల్ పాషా అందుకున్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకారాన్ని అందించిన గజ్వేల్ ఏబీసీ చిల్డ్రన్స్ ఆసుపత్రి బాద్యులు, నాయకులు పాల రమేష్ గౌడ్, అహ్మద్, ఆకుల ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రవి, నాగరాజు, రాజ్ కుమార్, కరుణాకర్, డప్పు ప్రశాంత్, పోతారాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ వైఖరి నిజంగా మారిందా?

మోహన్ భగవత్ ప్రసంగాన్ని బట్టి ఆరెస్సెస్ ప్రకటిత వైఖరిలో నిజంగా తలకిందులుగా మార్పు వచ్చినట్టుగా అనుకుంటే అది అమాయకత్వమే. భగవత్ నిజంగా ఏం చెప్పారంటే అర్థం చేసుకోవడానికి ఏవైనా ఆధారాలు కావాలంటే మనం 2020లో ఆయన చేసిన ప్రసంగాన్ని గుర్తు చేసుకోవాలి. నాగపూర్‌లో సంఘ్ కార్యకర్తల శిక్షణా తరగతుల్లో మాట్లాడుతూ ప్రతి మసీదు కిందా ఒక శివలింగాన్ని కనుగొని కొత్త వివాదం లేవనెత్తే ధోరణిని ఆయన విమర్శించారు. ఒక నిర్దిష్ట పరిస్థితుల్లో కొన్ని చారిత్రిక అవశ్యకతల వల్ల ఆరెస్సెస్ రామజన్మభూమి ఆందోళనలో చేరిందని ఆయన వివరించారు. మనం ఆ పని పూర్తి చేశాం. ఇక మరిన్ని ఆందోళనలు చేపట్టాలని మనం కోరుకోవడం లేదు' అన్నారు. అనంతరం ఆయన గ్యానవాపి మసీదు- కాశీ విశ్వనాథ ఆలయం వివాదం గురించి వివరించారు. ఇందుకు సంబంధించి అన్ని వైపుల వారూ ఒక చోట కూర్చుని పరిష్కారం వెతకాలనీ లేదంటే న్యాయవ్యవస్థ అత్యున్నతమైనది గనక కోర్టు నిర్ణయాన్ని ఆమోదించాలనీ పేర్కొన్నారు. ఇస్లాం ఆక్రమణదారులతో భారత్‌కు వచ్చి ఆలయాలను ధ్వంసం చేసిన చారిత్రక నేపథ్యంలో గ్యానవాపి మసీదు వివాదాన్ని ఆయన ముందుకు తీసుకొచ్చారు.అయోధ్య, కాశీ, మధుర మందిరం/మసీదు వివాదాలు హిందువులకు అనుకూలంగా పరిష్కరించబడాలనేది బిజెపి ఆరెస్సెస్ వైఖరి. ఇదే జరిగితే మిగిలిన వివాదాలను చేపట్టనవసరం వుండదు. మోహన్ భగవత్ ప్రసంగం ఆంతర్యం ఏమంటే బాబరీమసీదు విధ్వంసానికి దారితీసిన ఆందోళనలో ఆరెస్సెస్ పాల్గొన్నది గనక అది విలక్షణమైనది. గ్యానవాపి మసీదు వివాదం కూడా ప్రాధాన్యత కలిగిందే గానీ దానికోసం ఆందోళన అవసరం లేదు. దాన్ని హిందువులు ముస్లిముల మధ్య పరస్పర ఆమోదంతో లేదంటే ఒక కోర్టు నిర్ణయంతో పరిష్కరించాలి. మధురలో ఈద్గా మైదాన్ కృష్ణమందిరం తగాదాకూ ఇదే వర్తిస్తుంది.నిజంగా జరుగుతున్నదేమిటి?మోహన్ భగవత్ ప్రస్తుత ప్రసంగం ఆనాటి ప్రసంగం పరిధిలోనే వుంది. రామమందిర ఉద్యమం దానికదే విభిన్నమైందని ఆయన చెబుతున్నారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగిపోయింది గనక మరిన్ని ఆందోళనలు వుండకూడదు. వారణాసి మధుర వివాదాలకు సంబంధించి కోర్టులో వాజ్యాలు నడుస్తున్నాయి. అవి కాకుండా ఇతర చోట్ల మసీదు/మందిరం వివాదాలు వద్దని ఆరెస్సెస్ అధినేత అంటున్నారు. అయితే భగవత్ బోధిస్తున్న దానికి వాస్తవంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్నదానికి మధ్య లోతైన గండి వుంది.ప్రతి మసీదులోనూ శివలింగాన్ని వెతకాల్సిన పనిలేదని 2020లో ఆయన ప్రసంగం చేసిన తర్వాత వివిధ రాష్ట్రాలలో వివిధ మసీదుల మత స్వభావాన్ని గురించి అనేక లీగల్ వివాదాలు లేవనెత్తబడ్డాయి. దాదాపు 17 వాజ్యాలు నడుస్తున్నాయి. సంబాల్ షాహిఇమామ్ జామా మసీదు గురించీ, అజ్మీర్‌లో షరీఫ్ దర్గా గురించిన వాజ్యాలు%ౌ% వాటిలో తాజాగా వేసినవే.మతపరమైన విభజన రగిలించడం ద్వారా ఎవరూ 'హిందువుల నాయకుడు' కాలేరని మోహన్ భగవత్ అన్నారు. ఈ విధంగా చెప్పడం ద్వారా ఆయన రెచ్చగొట్టే కార్యక్రమాలకు పాల్పడవద్దని ఆరెస్సెస్ వెలుపల వున్న చెదురుమదురు వర్గాలను హెచ్చరిస్తున్నారన్నమాట. న్యాయవ్యవస్థలో కొన్ని వర్గాలు మత ప్రదేశాల వివాదాలపై వాజ్యాలను అనుమతిస్తున్నారని భగవత్‌కు తెలుసు. ఇందుకు సంబంధించిన 1991 ప్రార్థనా స్థలాల చట్టం నిబంధనలను విరుద్ధంగా వారు ఉల్లంఘిస్తున్నారు. ఈ న్యాయప్రక్రియ ద్వారా కాశీ మధుర వివాదాలు హిందువులకు అనుకూలంగా పరిష్కారమవుతాయని ఆయన ఆశిస్తున్నారు. న్యాయప్రక్రియపై ఆయన నమ్మకం నిరాధారమేమీ కాదు.

# నాణ్యత ప్రమాణాలతో చెరువు శాశ్వత నిర్మాణ పనులు చేయాలి

## - అధికారులు పనులను పర్యవేక్షించాలి.

ఏటూరునాగారం(ములుగు) జనవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:నాణ్యత ప్రమాణాలతో మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు.. ఈ రోజు వేంకటా పూర్ మండలం లోని లక్ష్మీ దేవి పేట గ్రామంలో 2 కోట్ల 86 లక్షల రూపాయల తో మంజూరు అయిన మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి సీతక్కఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు ఏళ్ల క్రితం అకాల వర్షాల తో మారేడు గుండ చెరువు కట్ట పూర్తిగా తెగి ప్రాణ నష్టం తో పంటలు కూడా పూర్తి గా దెబ్బతీయడం జరిగింది ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలి లేక పోతే అధికారుల పై చర్యలు తీసుకుంటామని ఈ వర్ష కాలం లోపు రైతులకు



అందుబాటులోకి తీసుకురావాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఏఎస్పీ ఏటూరు నాగారం,సంబంధిత అధికారుల తో పాటు



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లలితా జ్యువెలర్స్ 57వ బ్రాంచ్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 19 (తెలంగాణ పత్రిక)హన్మకొండ రాయపురలో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలర్స్ 57 బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, లలితా జ్యువెల్లర్స్ ఎండీ ఎం. కిరణ్‌కుమార్ తో కలసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య లలితా జ్యువెల్లర్స్ షోరూమ్ ను ప్రారంభించారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో హైదరాబాద్ తరువాత వరంగల్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇలాంటి వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఎంతో మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. వరంగల్ ప్రజలు నగల కోసం హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా లలితా జ్యువెలరీ మనకు అందుబాటులోకి వచ్చిందని అన్నారు.



దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రజల మన్ననలు పొందుతున్న యాజమాన్యాన్ని ఎంపీ అభినందించారు. వినియోగదారులకు



నాణ్యమైన బంగారు ఆభరణాలను అందుబాటు ధరలలో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకై పోరాటాలకు సిద్ధం కండి

## - బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 19 (తెలంగాణ పత్రిక)భవనిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డును రక్షించుకోవడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటం రాజు పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో బూర్గంపాడు మండల పెయింటర్స్ యూనియన్ కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిర్మారంగ కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు వివక్షత చూపుతున్నాయని విమర్శించారు. కార్మికుల కోసం ఖర్చు పెట్టవలసిన సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం దొడ్డిదారిన అడ్డగోలుగా ఖర్చు పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వపరంగా నిర్మించే అటువంటి అన్ని రకాల నిర్మాణ పనులకు స్థానిక కార్మికులను పనిలోకి తీసుకొని ఉపాధి అవకాశాలను మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సొంత ఇల్లు లేని నిర్మాణ రంగ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఇల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .సంక్షేమ బోర్డు యొక్క ఫలితాలను కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని అందుకోసం యూనియన్ లో సంఘటితం అవ్వాలని విజ్ఞప్తి చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సిఐటియు పోరాట ఫలితమని పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు లక్ష్యాలను ప్రభుత్వాలు నీరుగారిస్తున్నాయని విమర్శించారు. ప్రమాద బీమా పరిహారాన్ని 10 లక్షల రూపాయలకు పెంచాలని, సహజ మరణం పరిహారాన్ని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ




బోర్డు అమలు చేసే పథకాలను ప్రైవేటు పరం చేయాలనిచూసిన ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పోరాటం చేయబట్టే ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకుందని గుర్తు చేశారు. హక్కుల సాధన కోసం యూనియన్ గా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. యూనియన్ కార్యాలయం పోరాటాలకు వేదికగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడులను తీసుకొచ్చి నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి తూట్లుపొడుస్తుందని విమర్శించారు. కార్మిక హక్కులు కాలరాసే కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 5వ తేదీన లేబర్ కోడ్ ప్రతులను దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. పని గంటల పెంచాలని, కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కు ఉండకూడదని బిజెపి ప్రభుత్వం నియంతృప్తంగా వ్యవహరిస్తుందని విమర్శించారు.



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల ఆదాయాలు పెరగటం లేదని తెలిపారు. ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోతున్న నేపథ్యంలో వేతనాల పెరుగుదల, ఉపాధి అవకాశాల కోసం పోరాటాలు చేయటమే మార్గమని పేర్కొన్నారు. యూనియన్ కార్యాలయం వద్ద బూర్గంపాడు మండల పెయింటర్స్ యూనియన్ సీనియర్ నాయకులు మండల కార్యదర్శి ఎర్లంకి అప్పారావు జెండా ఆవిష్కరించారు. కార్యాలయం శిలాఫలకాన్ని కోటంరాజు ఆవిష్కరించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పుతల నరసింహారావు, పెయింటర్ సీనియర్ మండల గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పెయింటర్ సీనియర్ నాయకులు సగ్గెం శ్రీను, తోట మల్లయ్య, సిహెచ్ రమణయ్య, ఓర్సు పండు, నునే వేంకన్న, ప్రే చందు, కోటయ్య, పెరిక స్వామి, తదితరులు పాల్గొన్నారు

# పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.

కొత్తగూడెం ఆర్సి జనవరి 19 (తెలంగాణ పత్రిక )తెలంగాణా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు.అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు వడ్డుగూడెం.లో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను కొత్వాల.ఆదివారం పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ కె. సుజాత. తోపాటు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు.లపై వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. గత ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు పరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకే దఫా 2 లక్షల రుణమాఫీ చేశారన్నారు. ఈ నెల.26 వ తేదీ నుండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు



పంపిణి, రైతులకు ఎకరాకు 12 వేల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలు. ప్రారంభించనున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి మద్దతు పలకాలని కొత్వాల కోరారు. వడ్డుగూడెం లో పర్యటించిన కొత్వాలను మున్సిపల్ కమీషనర్ కె అరవింద్ సుజాత పలువూరు మహిళలు కొత్వలను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో.మున్సిపల్ కమీషనర్ కె.సుజాత, మేనేజర్ ఎల్



వి. సత్యనారాయణ, చావా రవి, ఎస్.కె.యాసిన్, ఎస్.కె.మౌలాబీ, సీనియర్ కాంగ్రెస్ ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చింత నాగరాజు, నందిగామ జయరాజు, కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్, ఎస్.కె. ఖాసీం, సోములపల్లి సత్యనారాయణ, మహబూబ్, షహనాజ్ బేగం.తదితరులు పాల్గొన్నారు.